

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 110 | ది.28-6-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

**తిరుమల,జూన్ 27 (వార్తాప్రభ) :** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక సమర్పించింది. దర్యాప్తులో బయటపడి పడిన అంశాలతో రెండ్రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సర్వోన్నత న్యాయస్థానానికి నివేదిక ఇచ్చింది. వివిధ కోర్టుల్లో నిందితులు వేసిన పిటిషన్ల వివరాలు, విచారణ పురోగతిని సిట్ నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. దర్యాప్తునకు నిందితులు కల్పిస్తున్న అడ్డంకులు, సాక్షులకు నిందితుల బెదిరింపులను కూడా నివేదికలో పొందుపర్చినట్టు తెలుస్తోంది.

# శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు, అభివృద్ధి

- ఏఐ సాయంతో జీరో క్రైమ్ రేట్
- వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే
- ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**గుంటూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి.. వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథానులో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు నాయుడు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు.. పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.



**వివేకా హత్య కేసు... గూగుల్ టేకౌవుట్..** హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్దతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యిండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు." అని సీఎం స్పష్టం చేశారు.

**ప్రభుత్వమే, పోలీసులే కాదు... యువత కూడా టెక్నాలజీ బాట పట్టాలి..** ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్ థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు.. పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను.. సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు.. తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం.. అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు.. ఏఐ లేనప్పుడు కంట్రోల్ చేశాం. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది.. ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే.. ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ది పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ.. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

- గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా
- ఏ ఇజమూ కాదు టూరిజమే కీలకం
- పర్యాటక రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు
- పర్యాటక శాఖ సలహాదారుగా యోగాగురూ బాబా రామ్ దేవ్
- జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్క్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సీఎం సమక్షంలో రూ.10,329 కోట్ల విలువైన 82 ఒప్పందాలు కుదుర్చుకున్న ఏపీటీడీసీ





**అమరావతి,జూన్ 27 (వార్తాప్రభ) :** గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) టూరిజం కాన్క్లేవ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని ఇజంల కంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.."ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్త్, వెల్త్, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయం కంటే ఎక్కువ మందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. శ్రీశైలంతో పాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**రియల్ టైమ్‌లో అనుమతులు-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు..** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పర్యాటక విధానం అమలవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. అనుమతుల విషయంలో ఒక్క గంట కూడా వృధా కాకుండా అనుమతులు ఇస్తామని వెల్లడించారు. "రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సీడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. పర్యాటక రంగంలో ఏపీ నెంబర్-1 కావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి టూరిజం మోడల్‌గా ఏపీ మారాలి. అనుమతులు రియల్ టైమ్‌లోనే లభించేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. ఏపీలో ఎలాంటి అవినీతి లేదు. పారదర్శకత, జవాబుదారీతనం ఉంది. ప్రస్తుతం ఏపీలో 3 వేల హోటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో వీటిని 15 వేలకు పెరిగేలా చేస్తాం. ఈ రంగంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తాం. ఏపీలో 21 టెంపుల్ సర్క్యూట్లు, 2 బుద్దిస్ట్ సర్క్యూట్లు, 25 థీమాటిక్ సర్క్యూట్లు ఉన్నాయి. బ్రిటీష్ వారు రవాణా కోసం తవ్వించిన బకింగ్ హామ్ కాలువ లాంటి వాటిని కూడా పర్యాటకానికి వినియోగిస్తాం. శ్రీశైలం నుంచి బెంగుళూరు. హైదరాబాద్, చెన్నైలకు కూడా హెలీ టూరిజం ప్రారంభిస్తాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా

- 8లో

# ఏడాది ప్రభుత్వ పాలనపై మంత్రి అచ్చెన్న ఆరా

- సామాన్యుడి మనోభావాన్ని తెలుసుకున్న మంత్రి అచ్చెన్న
- టీ దుకాణ యజమానితో ముచ్చటించిన అచ్చెన్న



**పార్వతీపురం,జూన్ 27 (వార్తాప్రభ) :** సామాన్యుడి మనోభావాలు తెలుసుకోవాలన్న ఆలోచనతో మన్యం జిల్లా పార్వతీపురం పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తిరుగు ప్రయాణంలో బూర్జమండలం, మదనాపురం కూడలి వద్ద టీ దుకాణంలో సామాన్యులతో మాట్లాడారు. మంత్రి హోదాను మరిచి సామాన్య వినియోగ దారుడిగా టీ దుకాణం వద్ద కూర్చున్న మంత్రి అచ్చెన్న టీ దుకాణం వద్ద టీ తాగుతూ యజమానితో మాటా మంతి కలిపారు. ఆయన జీవన విదానాన్ని అడిగి తెలుసుకున్న అచ్చెన్న కు అతని మనోభావాన్ని కూడా తెలుసుకోవాలన్న ఆలోచన మనసులో మెదిలింది. దీనితో మాటా మంతి కొనసాగిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిపై మంత్రి ఆరా తీశారు. టీ దుకాణం యజమాని ఏడాది పాలనపై తన మనోగతాన్ని తెలుపుతూ కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తపరిచారు.


**IN THE COURT OF THE VII ADDL SENIOR CIVIL JUDGE COURT : VIJAYAWADA**

EP No. 94/2022
in OS No. 1095/2014

Betwen
Uma Sai Enterprises.
Rep. by its Proprietor
Narayanam Uma Devi
---------DHR

1)s Abdual Rawoof, Navarang Textiles, D.No.11-30-84/1, Seshaiah Sai Street, Samrangam Chowk, Vijayawada-520001
2) Sajid Busan Partner, Navarang Textiles, D.No.11-30-84/1, Seshaiah Sai Street, Samarangam Chowk, Vijayawada-520001
---------JDR's

పైనెంబరు EP లో 1 మరియు 2 JDR లు ఎన్ని పర్యాయములు కోర్టు వారు నోటీసు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు 4-7-2025 తేదీ నాటికి వాయిదా వేయుచు ఈ ప్రకటన ద్వారా పై తెలిపిన JDR లకు తెలియ చేయవలసినదిగా ఆర్డరు వేసియున్నారు. కావున పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 లకు హాజరు కావలెను. లేనిచో శ్రీ కోర్టు వారు తీసుకొను చర్యలకు మీరు బాధ్యులగుదురు అని తెలియజేయడమైనది.

ఇట్లు
**కె.బి.రాఘవరావు**
అడ్వకేట్
డోర్.నెం.23-11-31,
సత్యనారాయణపురం, విజయవాడ-11
సెల్ : 98482 58876

విజయవాడ
ది. 25-6-2025


# పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తాం

- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని గృహ నిర్మాణ లేవుట్ల పరిశీలన, లబ్ధిదారులతో మాటామంతి



**విశాఖపట్టణం,జూన్ 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఎన్.టి.ఆర్. కాలనీల్లోని పెండింగ్ పనులను అతి త్వరలోనే పూర్తి చేసి ఇళ్లను అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్టణం జిల్లా ఆనందపురం మండలంలోని గిడిజాల, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని పైడివాడ అగ్రహారం గృహ నిర్మాణ లేఅవుట్లను స్థానిక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేశ్ బాబులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణాల కోసం అందుబాటులో ఉంచిన ఇనుము, ఇసుక, ఇతర ముడిసరుకులను, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఆయా లేఅవుట్లలో ఉన్న తాజా పరిస్థితిని పరిశీలించి అక్కడి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేవుట్ల పరిధిలో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళిక లేకపోవటం వల్ల ఇబ్బందులు తలెత్తాయని, ఆ లోపాలను సరిదిద్ది నాణ్యమైన రీతిలో ఇళ్లను నిర్మించి పేదలందరికీ అందజేస్తామని మంత్రి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చిందని, ఆ మేరకు ప్రస్తుతం అందిస్తున్న నగదుకు అదనం బీసీ, ఎస్సీలకు రూ.50,000, మైదాన ప్రాంత ఎస్టీలకు రూ.75వేలు, గిరిజన ప్రాంతాల్లో ఉండే ఎస్టీలకు రూ.1లక్ష అదనపు సాయం అందిస్తామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి 3 సెంట్లు, పట్టణ ప్రాంతం వారికి 2 సెంట్లు స్థలం ఇస్తామని పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్. కాలనీలకు సమీపంలో దుకాణ సముదాయాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, పేద ప్రజల ఆర్థిక శక్తి పెరిగేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

**నాణ్యతకు పెద్దపీట వేస్తాం... సకల సౌకర్యాలు కల్పిస్తాం..** ఆనందపురం మండలం గిడిజాల, సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం లేఅవుట్లను చూసిన మంత్రి పెద్దపెద్ద లేఅవుట్లు వేశారు గానీ, మౌలిక వసతుల విషయంలో ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టలేకపోయారని అభిప్రాయపడ్డారు. జలజీవన్ మిషన్, అమృత్ పథకాలను సరిగా గత పాలకులు వినియోగించుకోలేకపోయారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ వల్ల ఆ పథకాలను గడువును కేంద్రం పెంచిందని గుర్తు చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా ప్రతి ఎన్.టి.ఆర్. కాలనీకి అతి త్వరలోనే తాగునీటి సదుపాయం కల్పిస్తామని, రెండు మూడు నెలల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. నాణ్యమైన వస్తువులను, ముడి సరకులను వినియోగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశామని చెప్పారు. పేదలు పదికాలాల పాటు ఉండేలా నివాసయోగ్యమైన రీతిలో ఇళ్లు కట్టి ఇస్తామని ఉద్ఘాటించారు. వీలైనంత త్వరలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. తాత్కాలికంగా జీవీఎంసీ, వీఎంఆర్డీఏ నుంచి సహకారం తీసుకొని విద్యుత్, తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. 2014-19 కాలంలో చంద్రబాబు నాయుడు హయాంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు అంకురార్పణ పలికామని, రూ.2.50 లక్షలు అందించామని గుర్తు చేశారు. ఎస్సీ, బీసీ వర్గాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. గిడిజాలలో 45.76 ఎకరాల్లో 2,098 ప్లాట్లు వేశామని, 1869 మంది లబ్ధిదారులకు మంజూరు చేశామని వివరించారు. పైడివాడ అగ్రహారంలో 320.83 ఎకరాల్లో వేసిన లేఅవుట్ లో 10,228 ప్లాట్లు ఉన్నాయని, 8925 మందికి ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు. రాజకీయ పరమైన విభేదాలకు తావు లేకుండా గృహనిర్మాణ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తామని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.

**అవకతవకలపై లోతైన విచారణ జరిపిస్తాం...** గృహ నిర్మాణ లేఅవుట్లలో, ఇళ్ల నిర్మాణాల విషయంలో జరిగిన అవకతవకలపై లోతైన విచారణ చేయిస్తామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని

- 8లో

# విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- డైరెక్టర్లకు కావాల్సినంత స్వేచ్ఛనిస్తాం, ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చండి
- విద్యుత్ ఒప్పందాల అమలుపై రోజువారి సమీక్షలు చేయండి
- జెన్ కో అధికారులు, డైరెక్టర్ల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూన్ 27 (వార్తాప్రభ) :** రాబోయే 5, పది సంవత్సరాలకు రాష్ట్రంలో ఏర్పడనున్న విద్యుత్తు డిమాండ్ అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రజాభవన్లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, జెన్కో డైరెక్టర్లతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023లో మార్చిలో వచ్చిన 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్, 2025 మార్చిలో వచ్చిన 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని 2029-30 నాటికి ఎంత మేరకు డిమాండ్ పెరుగుతుంది, అదే పద్ధతిలో 2030-35, 2047 సంవత్సరాలకు ఏర్పడే విద్యుత్తు డిమాండ్ అందుకు అనుగుణంగా వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవనం, పెరుగుతున్న పరిశ్రమలు, వ్యవసాయ వినియోగం, మారిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెరగనున్న విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అంచనాలు రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ను అందిస్తుంది ఇందుకు గాను ఆర్థిక శాఖ ద్వారా విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి 12,500 కోట్లు చెల్లింపులు జరుగుతున్నాయి అన్నారు. నిరుపేదలకు ఆర్థిక చేయూతను అందించేందుకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం ప్రస్తుతం వీటి విలువ2 వేల కోట్ల వరకు ఉంది అది భవిష్యత్తులో పెరిగి మూడు వేల కోట్ల వరకు చేరుకునే అవకాశం ఉంది మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు భవిష్యత్తులో 17 వేల కోట్ల వరకు ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గ్రీన్ ఎనర్జీని పెద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు చేసుకుని వేగంగా కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది ఈ పథకం ద్వారా 6.70 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురానున్నాం, మొత్తం సోలార్ పంపు సెట్లు వినియోగిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 2030-31, 2035 నాటికి థర్మల్ విద్యుత్తు కు ఉండే డిమాండ్ దృష్టిలో పెట్టుకొని 50 సంవత్సరాల క్రితం నిర్మించిన రామగుండం, కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్ల స్థానంలో కొత్తవి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జాప్యం
- జోక్యం చేసుకున్న ఉన్నత న్యాయస్థానం
- తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా

**తెలంగాణ,జూన్ 27 (వార్తాప్రభ) :** తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర హైకోర్టు దృష్టి సారించింది. నిర్ణీత సమయంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ప్రభుత్వ స్పందనను కోరింది. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించింది. సకాలంలో ఎన్నికలు జరపకపోవడానికి గల కారణాలను తమకు నివేదించాలని నోటీసులో స్పష్టంగా పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# యనమలతో మంత్రి సుభాష్ మర్యాదపూర్వక భేటీ

● మంత్రి సుభాష్ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసలు



**తుని,జూన్ 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడును మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా తునిలో యనమల స్వగృహంలో శుక్రవారం ఈ భేటీ జరిగింది. తునిలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి సుభాష్ పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు ఇంటికి వెళ్లి కలిశారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా, రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ వేత్తగా యనమల రామకృష్ణుడు కు గుర్తింపు ఉన్న విషయం విధితమే. ఈ సందర్భంగా యనమల మంత్రి సుభాష్ ను సాదరంగా ఆహ్వానించి కుశల ప్రశ్నలడిగి పలు అంశాలపై ముచ్చటించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంలో ఆనందం వ్యక్తం చేస్తూనే పార్టీ కార్యాచరణ, అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ఇరువురు కొంతసేపు చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ చేస్తున్న అభివృద్ధిని, సామాజిక సేవా కార్యక్రమాలను యనమల ప్రశంసించారు.

# జూలై 1నుంచి ఉచిత కట్టుడు పళ్ల ఉచిత వైద్య శిబిరం....



**గుడ్లవల్లేరు,జూన్ 27 (వార్తాప్రభ) :** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి 2వరకు అత్యంత విలువైన రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్)తో పాటు ఉచిత కట్టుడు పళ్ల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యం పొందే ఆసక్తి గలవారు 98496 74267నెంబర్‌కు ఫోన్ చేయగలరని డాక్టర్ బండారు కోరారు.

# గూడూరులో ఎక్సరే సీఆర్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,జూన్ 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గూడూరు గ్రామం లో సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఎక్సరే సీ ఆర్ యూనిట్ ను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీసీ చైర్మన్ పోతన స్వామినాయుడు టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపి నాగబాబు దాసరి ఉమా సాయిరాం హాస్పటల్ డైరెక్టర్స్ రసంశెట్టి దుర్గారావు బేతల స్వామి మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాస రావు పోతన రామోజీ ఎన్ ఏ బేగ్ బాసంశెట్టి శ్రీనివాస రావు తోట వేణు కాట్రేడ్డి నాగ మురళి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు శేషు కుమార్ నరేంద్ర కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**గిద్దలూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో గత 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలల్లో భాగంగా హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మొర్రి పిచ్చయ్య బదిలీపై కొమరోలు మండలంలోని అల్లినగరం జిల్లా ఉన్నత పాఠశాలకు, ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న జక్కా రమాదేవి బదిలీపై గిద్దలూరు పట్టణంలోని బాలికలోన్నత పాఠశాలకు, ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న జగజ్జీవన్ కుమార్ బదిలీపై గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ కు బదిలి కాబడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలతో తమ అనుబంధాలను, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జనార్దన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, బాలసుందరం, సుబ్బారావు,చంద్రకళ నాగరాజు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల తయారీ కేంద్రను ప్రారంభించిన నాబార్డ్ ఏపీ సిజిఎం ఎం హరగోపాల్



**విస్సన్నపేట,జూన్ 27 (వార్తాప్రభ) :** కొండపర్వ గ్రామంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర పౌండేషన్ ల ఆధ్వర్యంలో కృష్ణ సుధా అకాడమీ నందు జీవన ఎరువుల తయారీ కేంద్రమునంను నాబార్డ్ సిజిఎం ఎం హరగోపాల్ ప్రారంభించారు. సేంద్రీయ సహజ వ్యవసాయం 38 ఎకరాలలో చేయటం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేంద్రియ వ్యవసాయ ఆహార పదార్థాలతో కార్యక్రమం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆ కార్యక్రమానికి సుధా కృష్ణ అకాడమీ ఆధునిక వ్యవసాయ శాస్త్ర కేంద్రం పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. ఆరోగ్యాన్నిచ్చే జీవన ఎరువులను తయారుచేసి సహకార సంఘాల ద్వారా రైతులకు అందించాలనే ఆలోచన మహోన్నతమైనది అన్నారు. జీవన ఎరువులు తయారీతో పాటు రైతులకు వారి పంటలకు వినియోగించుకోవలసిన కషాయాలు ఔషధాలు అకాడమీ ఈడి డాక్టర్ రామాంజనేయులు ప్రత్యక్ష పరిరక్షణలో అందించడం ఒక భరోసా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ డైరెక్టర్ రాంబాబు రైతులకు సూచనలు ఇచ్చారు. సి ఎస్ ఏ మరియు కే ఎస్ ఏ వి రామాంజనేయులు చంద్రశేఖర్ రాంబాబు రవితేజ, జి శ్రీనివాస్ రెడ్డి బెంజిమెన్ రెడ్డి వీర వెంకటేశ్వరరావు వి రాంబాబు డాక్టర్ గౌరీ శంకర్ కృష్ణ సుధా అకాడమీ ఆధునిక వ్యవసాయ శాస్త్ర కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పశువైద్య కళాశాల నందు రైతు సమ్మేళన కార్యక్రమం





**గన్నవరం,జూన్ 27 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి మరియు జాతీయ మాంస పరిశోధన సంస్థ హైదరాబాద్ వారి ఆద్వర్యంలో రైతు సమ్మేళనా కార్యక్రమం గన్నవరం ఎన్టీఆర్ పశువైద్య కళాశాల పశుగణ క్షేత్ర సముదాయం నందు నిర్వహించబడినది. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ , గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్, గ్రామ పంచాయతీ నిడమర్తి సర్పంచ్ సౌజన్య లు విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రొ. పి.వి.యెస్. కిశోర్, అసోసియేట్ డీన్ వారు అధ్యక్షత వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పశుసంవర్ధకం అనేది వ్యవసాయానికి ఒక ముఖ్యమైన భాగం. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పాలు, మాంసం, గుడ్లు వంటి ఉత్పత్తులను పశుసంవర్ధకం ద్వారా ఉత్పత్తి చేయవచ్చు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, మాట్లాడుతూ పశుసంవర్ధకం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. ఈ రంగంలో అభివృద్ధి సాధించడానికి, మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. డా. బాల్ బుద్దే, సంచాలకులు, జాతీయ మాంస పరిశోధన సంస్థ, హైదరాబాద్ వారు మాట్లాడుతూ, పశుసంవర్ధక రంగంలో అభివృద్ధి మరియు మెరుగైన పద్ధతుల గురించి తెలియజేశారు. డా. బసవా రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్టు, జాతీయ మాంస పరిశోధన సంస్థ, హైదరాబాద్ వారు మాట్లాడుతూ మంచి దిగుబడిని ఇచ్చే జాతులను ఎంచుకోవడం మరియు పశువులకు సమతుల్య ఆహారం అందించడం అవసరమని తెలిపారు.కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖాదికారి, డా.చిన్న నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనేక పథకాలను అమలు చేస్తోంది. రైతులకు సబ్సిడీలు, రుణాలు, శిక్షణ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మరిన్ని వివరాల కోసం, మీ దగ్గరలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని సంప్రదించండని వివరించారు. ప్రొ. పి.వి.యస్. కిశోర్, అసోసియేట్ డీన్ వారు మాట్లాడుతూ ఈ కిసాన్ మేళా పాడి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, పశుసంవర్ధక రంగంలో నూతన సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను మరియు అధిక పాల దిగుబడినిచ్చే మేలు జాతి పశువుల యాజమాన్యం గురించి తెలియజేశారు. ఈ మేళాలో వ్యవసాయ, అనుబంధ రంగ స్టాళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది. శాస్త్రవేత్త మరియు రైతు చర్చా గోష్టి జరుపబడినది. పాడి రైతులకు ఖనిజ లవణ మిశ్రమము మరియు పశువుల దాణాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , డా. సి.హెచ్. వెంకట శేషయ్య, కిసాన్ మేళా సమన్వయకర్త, డా. ఆశాలత, డా. అనిల్,600 మంది పాడి రైతులు, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ పీజీ సెట్-2025లో అత్యుత్తమ ర్యాంకులతో ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ప్రభంజనం

● గణిత శాస్త్ర విభాగంలో ప్రథమ ర్యాంకు

**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీజీ ప్రవేశ పరీక్ష -2025 లో వివిధ సబ్జెక్టుల్లో పది లోపు 11 ర్యాంకులు సాధించి ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేసారు. ఏపీ పీజీ సెట్ లో ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పరీక్షలో గణిత శాస్త్ర విభాగంలో ప్రథమ ర్యాంకుతో పాటు 3,5,5,8 ర్యాంకులు, కంప్యూటర్ సైన్స్ విభాగంలో 3, 8, 10 ర్యాంకులు,గణాంక శాస్త్ర విభాగంలో 9వ ర్యాంకు,ఎలక్ట్రానిక్స్ విభాగంలో 4,5 ఆదిత్య విద్యార్థులు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి టాప్ ర్యాంకుల సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ర్యాంకర్లను అభినందించి మాట్లాడుతూ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించడమే కాకుండా, ఏపీ పీజీ ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారని అన్నారు.గణిత శాస్త్ర విభాగంలో స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించిన కె. వైష్ణవిని టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, శాఖాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాభ్యాసానికి పదివేల రూపాయలు ప్రోత్సాహం



**హనుమాన్ జంక్షన్,జూన్ 27 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జస్వంత్ శ్రీరామ్ కు 10 క్లాసులో 528 మార్కులు వచ్చిన సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ రాణా విద్య ద్వారా ఇంటర్మీడియట్ విద్యాభ్యాసానికి పదివేల రూపాయలు ప్రోత్సాహ నగదు బహుమతి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చేతులమీదుగా జస్వంత్ శ్రీరామ్ తండ్రి సురేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ నాలుగు సంవత్సరాల నుంచి ఆంధ్ర తెలంగాణలో కూడా విద్యార్థులకు ప్రోత్సాహ నగదు బహుమతి అందజేస్తూ అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో మొక్కలను నాటుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, రాణా వెల్ఫేర్ సొసైటీ సభ్యులుగంటా కృష్ణమోహన్, భూపతి మహేష్ కుమార్, బాశెట్టి ప్రసాదు, చలమల శెట్టి శ్రీనివాసరావు పండలనేని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఐడియల్ డిగ్రీ కాలేజీలో డ్రగ్స్‌పై అవగాహన



**కాకినాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ - యూత్ ఫోర్స్, ఈగల్ పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు డ్రగ్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగిల్ విభాగం, సబ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే చట్టపరమైన పరిణామాలు గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. యువతకు నేరాల నుంచి దూరంగా ఉండాలని,తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా లేక అమ్మినా 14446 లేదా 1972 టోల్ ఫ్రీ నెంబర్ల కు కాల్ చేయాలన్నారు. సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యురాలు డా. సుమయ్య రుషీకా మాట్లాడుతూ,యోగా, ధ్యానం ద్వారా ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనవచ్చని సూచించారు.యువత తాము ఎదుర్కొనే ఒత్తిడిని మానసికంగా నియంత్రించుకోవడం కోసం రోజూ కొన్ని నిమిషాలు ధ్యానం చేసేందుకు అలవాటు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్ కి నో చెప్పండి - జీవితానికి యస్ చెప్పండి..! అనే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో డా. టి.సత్యనారాయణ, ఐడియల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, వై.ఆర్.సి. చౌదరి,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్,ఈగిల్ పోలీసు టీమ్ సభ్యులు, సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ యువజన విభాగానికి చెందిన పావని,అర్జున్,రకీబ్, రాజేష్,బాషా పాల్గొన్నారు.

# శ్రద్ధగా విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలు అధిరోహించాలి

-విద్యార్థులకు కిట్లు పంపిణీ




**కిర్లంపూడి,జూన్ 27 (వార్తాప్రభ) :** విద్య అభ్యసించే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి శ్రద్ధగా విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని మాజీ సర్పంచ్ జంపన సీతా రామచంద్ర వర్మ అన్నారు.సోమవారం గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.హెచ్ ఎం మల్లేశ్వరరావు ఆధ్యర్యంలో విద్యా కమిటీ చైర్మన్ పి. వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించిన విజయాలు పొందాలని సూచించారు. ఉపసర్పంచ్ సూతి శ్రీను గంగిరెడ్డి దొరబాబు మంచి కంటి శ్రీను నీటి సంఘం అధ్యక్షుడు జ్యోతుల కోటి విద్యార్థులకు దుస్తులు,బూట్లు పంపిణీ చేశారు.

# ఘనంగా బంకించంద్ర ఛటర్జీ జయంతి



**కృత్తివెన్ను,జూన్ 27 (వార్తాప్రభ) :** గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు,వందేమాతరం గేయ రచయిత బంకిం చంద్ర చటర్జీ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ఆయనచిత్ర పటానికి ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు పూలమాల వేసి నివాళులు అర్పించారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశం అంతా కూడా గర్వంగా,ప్రతి నిత్యం పాడుకొనే గీతం వందేమాతరం అని , ఈ గేయ రచయిత బంకిం చంద్ర చటర్జీ 1838 లో జూన్ 27 వ తేదీన బెంగాల్ లోని కంటల్పరా లో సనాతన బ్రాహ్మణ కుటుంబం లో జన్మించారని ,భారత దేశాన్ని మాతృ దేవతగా మరియు భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కార్యకర్తలకు స్ఫూర్తి నిస్తూ వ్రాసిన గొప్ప గేయమని ఆయన అన్నారు.అలాగే ప్రతి నిత్యం మన దేశం లోని పాఠశాలలలో,ప్రభుత్వ కార్యాలయాలలో మనం గర్వంగా గౌరవంగా ఆలపించే ఈ గేయాన్ని ప్రతి భారతీయ పౌరుడు గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం,విజయ్ కుమార్ రాజ్యలక్ష్మి, యేసు బాబు మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీక్ తో త్రుటిలో తప్పిన ప్రమాదం



**విస్సన్నపేట,జూన్ 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంల కేంద్రంలో మర్రిబోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు గృహంలో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు భారీగా ఎగసిపడ్డాయి. సమయ స్ఫూర్తితో దగ్గరలో ఉన్న ఇసుకతో మంటలను అదుపులో తీసుకురా వడం జరిగింది. ప్రోటీన్ బాడీ ప్రమాదం తప్పినట్లు పరిసరవాంతవా సులు చెపుతున్నారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న కూటమి పెద్దలు ఆయనను మరియు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రంగస్థల కళాకారులను గుర్తించి పెన్షన్ పెంచండి



**కోడూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** రంగస్థల కళాకారులను గుర్తించి వారికి ఇచ్చే పెన్షన్ డబ్బులు పెంచాలని కోడూరు మండలం డిప్యూటీ తాసిల్దార్ సౌజన్య కిరణ్మయి కు గురువారం రంగస్థల కళాకారుడు (హరికథా కళాకారుడు) లంకె వెంకటస్వామి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్రుడునైన నేను హరి కదా గాయకునిగా ఎన్నో వేల కార్యక్రమాలు నిర్వహించాను. 2001 వ సంవత్సరంలో నాకు తొలిసారిగా 300 రూపాయలు పెన్షన్ ప్రతినెలా అందించేవారు అప్పటి నుండి పలు దపాలుగా పెంచుకుంటూ ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ వలె మాకు కూడా 4000 రూపాయలు పెన్షన్ మంజూరు చేస్తున్నారు. ఈ పెన్షన్ డబ్బులు కుటుంబ పోషణ చాలడం లేదు. కనీసం మాకు వైద్య ఖర్చులు నిమిత్తం కూడా సరిపోవడం లేదు. కావున ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు మా రంగస్థల కళాకారులను గుర్తించి ప్రస్తుతం మంజూరు చేసే 4 వేల రూపాయల పెన్షన్ ను 6 వేలకు పెంచాలని కోరుతున్నామన్నారు.

# 4వ నెంబర్ కాలువపై తూముల కల్వర్ట్ ఏర్పాటు



**కోడూరు, జూన్ 27 (వార్తాప్రభ) :** కోడూరు మండలం వీ.కొత్తపాలెం గ్రామంలో కల్వర్ట్ సమస్య పరిష్కారమైంది. గ్రామంలోని నాలుగో నెంబర్ పంటకాలువపై గతంలో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ శ్లాబ్ ఇటీవల కూలిపోయింది. దీంతో కాలువ అవతల ఉన్న దాదాపు వందకు పైగా ఎకరాల సాగుభూమికి రాకపోకలకు అంతరాయము కలిగింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభించేందుకు తమకు ఎదురైన ఇబ్బందిని రైతులు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకట్రామ్ తక్షణమే స్పందించి తూములు ఇవ్వటంతో వీ.కొత్తపాలెం నీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర పర్యవేక్షణలో తూములు ఏర్పాటు చేసి, సాగునీటి సరఫరాకు, రైతుల రాకపోకలకు అనువుగా తాత్కాలిక మార్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూపతి అశోక్, సనకా వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వరరావు, సనకా శ్రీరాములు, సనకా శ్రీను, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# యడవల్లి విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు.



**గిద్దలూరు, జూన్ 27 (వార్తాప్రభ) :** రాచర్ల మండలం లోని యడవల్లి గ్రామానికి చెందిన మొర్రి. సుమంత్ కు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఫలితాలల్లో కడప జిల్లాలోని ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీ క్యాంపస్ నందు సీట్ వచ్చిందని తల్లిదండ్రులు తెలిపారు. మొర్రి. సుమంత్ 10.వ తరగతిలో మంచి మార్కులు సాదించడంతో ట్రిపుల్ ఐటీ సీట్ వచ్చింది. సుమంత్ మాట్లాడుతూ చదువును ఇష్టపడి చదివితే ఫలితం పొందగలమన్నారు. తనకు తన తండ్రి అయిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ఆదర్శమని,వీరు అల్లినగరంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మొర్రి. సుమంత్ ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు మరియు బంధు-మిత్రులు అభినందించారు.

## బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 27 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ పోలీసుల కార్డన్ సర్చ్ ...మద్యం,గుట్కా సీజ్.





**ఎల్బీనగర్: వార్తప్రభ(జూన్ 27):**సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "కమ్యూనిటీ కనెక్ట్, కార్డన్ %డ% సెర్చ్ ఆపరేషన్" నిర్వహించారు. మొత్తం 840 ఇళ్లలో తనిఖీలు నిర్వహించి రూ.8000 విలువైన మద్యం బాటిళ్లు, రూ.19000 విలువైన గుట్కా ప్యాకెట్లను సీజ్ చేశారు. నంబర్ ప్లేట్ లేని 53 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 6 మంది అనుమానితులు, 2 రౌడీషీటర్లను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 240 మంది పోలీసులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలు గుర్తించి సంబంధిత శాఖలకు తెలియజేస్తామని డీసీపీ తెలిపారు. ఈ సర్చ్ లో అధికారులు:డీసీపీ, అడిషనల్ డీసీపీ, ఏసీపీ, సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.34.70కోట్ల విలువైన రోడ్లు,బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేలు, ఎంపీ.



**ఎల్బీనగర్: వార్తాప్రభ (జూన్ 27):**:కల్వకుర్తి నియోజకవర్గంలో రూ.34.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్లు,బ్రిడ్జిలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా.మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమనగల్‌లో వ్యాపార మార్కెట్‌లో షట్టర్లు ప్రారంభించారు. అనంతరం చారకొండ రోడ్డుకు రూ.4.50 కోట్లు,తుర్కలపల్లి బ్రిడ్జికి రూ.4.60 కోట్లు,తిమ్మరాశిపల్లిలో బీటి రోడ్డురూ.25.60 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ... కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక ఆలయంలో యాగశాల ప్రారంభోత్సవానికి రండి

**మల్కాజిగిరి :జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 29 న ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో గల వరసిద్ధి వినాయక ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన యాగశాల ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ గోపాల్ నగర్ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



# మాదక ద్రావ్యల కు దూరంగా ఉండాలి

### ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాళ్ళు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం. మాదక ద్రావ్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ చాలా చక్కగా వివరించారని వారికి సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ తరపున కరిష రత్నకుమారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి సమాజంలో డ్రగ్స్ అనేది విద్యార్థుల, యువతీ, యువకుల భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. ఈ డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబం తీవ్రంగా నష్టపోవడమే కాకుండా తల్లిదండ్రులు మానసిక శోభను కూడా అనుభవిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ క్రయవిక్రయాలు జరిగితే పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, అనుకోని పరిస్థితుల వలన డ్రగ్స్ కు బానిస అయితే వారికి కౌన్సిలింగ్ ఇప్పించి, డ్రగ్స్ నివారణ పట్ల కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువతను డ్రగ్స్ నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మీ జీవితం డ్రగ్స్ రహితమైతే ఆనందమైన జీవితం మీ చేతుల్లోనే ఉండిపోతుందని తెలిపారు. గంజాయి కి దూరంగా ఉండాలని మంచి జీవితం పొందాలని తెలిపారు. మన చుట్టూ ఉన్నవారు, సమాజం మానసికంగా, ఆరోగ్యంగా, ఆర్థికంగా బాగుంటేనే సమాజం బాగుంటుందన్నారు. మన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనితో పాటుగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ సహకారంతో మన జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో చేస్తున్న కృషిని అభినందించారు. వీరి హయాంలో గంజాయి నివారణ, అరాచకాలు, అవినీతి దోపిడీలు,చాలా వరకు తగ్గాయని, పేదవారికి న్యాయం జరుగుతుందని, తమ వద్దకు వారికి వెంటనే ఇబ్బంది తొలగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు కరిష రత్నకుమారి, బులక్ష్మి, నిర్మల, దార్ల లక్ష్మి, బాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి షమీమ్, శాంతి, లావణ్య, రమాదేవి, కేసర్, బుజ్జమ్మ, సునీత, రమ, లత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల నమ్మకంతోనే మనుగడ సాధ్యం

### సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఖాతాదారుల సమావేశంలో చైర్మన్ రాజు



**మల్కాజిగిరి జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** వినియోగదారుల నమ్మకంతోనే బ్యాంకుల మనుగడ సాధ్యమమవుతుందని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు అన్నారు. 27 సంవత్సరాలుగా తమ సొసైటీ మీద నమ్మకంతో ఖాతాదారులు డిపాజిట్లు చేస్తూ అధిక శాతం వడ్డీ పొందుతున్నారని చెప్పారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హనుమాన్ పేటలో సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఖాతాదారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిటిజెన్ కో-ఆపరేటివ్ సొసైటీ సహకార సంఘం 1997లో స్థాపించబడిందని, మార్చి 2024 నాటికి రూ. 4,000 కోట్ల వ్యాపారాన్ని అధిగమించి రూ. 77.58 కోట్ల లాభాన్ని ఆర్జించినట్లు చైర్మన్ రాజు తెలిపారు. ప్రధానంగా బంగారు రుణాలు, గృహ రుణాల వంటి ఆర్థిక సేవలను ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో బహుళ-రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీగా పనిచేస్తోందని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు వెల్లడించారు. వ్యక్తిగత, వీక్లీ , చిన్న రుణాలతో పాటు బీమా పథకాలను కూడా తమ సొసైటీ అందిస్తుందని వివరించారు.ఈ ఏడాది రూ. 5 వేల కోట్ల వ్యాపారం లక్ష్యంగా పెట్టుకున్నామని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ మన్నె నరేంద్ర కుమార్ తెలిపారు. 11 శాతం పురోభివృద్ధి సాధించినట్లు వివరించారు. సొసైటీ కొత్తగా 10 నూతన బ్రాంచ్ లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించిందని, అందులో 5 తెలంగాణాలో, మరో 5 ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సోమలింగం గౌడ్, మేనేజర్ ఎస్ ఎం పీరాన్ , ఖాతాదారులు ఏ.వీ స్వామి, మహమ్మద్ నూర్ , శంకర రావు పాల్గొన్నారు.

# విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో.. స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత, ఎస్.ఎస్. వి. ప్రసాద్







**కాప్రా, జూన్ 27:(వార్తా ప్రభ)**విశ్వ ఆర్ట్స్ మరియు మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత ఎస్. ఎస్.వి.ప్రసాద్, వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ వాలీబాల్ రిఫరీగా కోచ్ గా మేనేజర్ గా పలు రాష్ట్రాల్లో పలు టోర్నమెంట్లు నిర్వహించినందుకు గాను, శిరిపురపు శోభన వరప్రసాద్ కి తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు లభించింది. ఈనెల జూన్ 22వ తేదీన వరల్డ్ మ్యూజికల్ దినోత్సవం, మరియు ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం, మరియు స్పోర్ట్స్ దినోత్సవం సందర్భంగా విశ్వ ఆర్ట్స్, మరియు మన కళాక్షేత్రం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేసి మూమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రసంగిస్తూ గతంలో వాలీబాల్ కోచ్ గా రాష్ట్ర జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలో రిఫర్ గా వ్యవహరించారని ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు , సినీ నటులు, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ప్రసాద్ ప్రస్తుతం కాప్రా ఈసియల్ కమలా నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్లో ట్రెజరర్ గాను సేవలు అందిస్తున్నారు. అధ్యక్షులు బి. ఎల్లారెడ్డి, కార్యదర్శి జీవీ. నారాయణ మరియు ఇతర సభ్యులు ప్రసాద్ ను అభినందించారు. ప్రసాద్ గతంలో మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి కాలనీస్ హైస్కూల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం, మరియు పాఠశాల సిబ్బంది, మరియు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

# నేడే ముఖ్యమంత్రి చేతులు మీదుగా పి జి ఆర్ ఫ్లైఓవర్ శుభారంభం : ఎమ్మెల్యే గాంధీ వెల్లడి



**శేరిలింగంపల్లి,జూన్ 27 (వార్తాప్రభ):**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పిజెఆర్ ఫ్లై ఓవర్ ను జూన్ 28వ తేదీన శనివారం ప్రారంభించనున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,నాయకులు,కార్యకర్తలు, అధికారులు,సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ పిజెఆర్ ఫ్లై ఓవర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్,జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే,డీసీ ప్రశాంతి,సిఈ ప్రాజెక్ట్స్ భాస్కర్ రెడ్డి,ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ ఫ్లై ఓవర్ కి పిజెఆర్ పెట్టడం గొప్ప విషయం అని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారు.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు సాంత్వన చేకూరుతుందని,ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ లక్ష్మీ,ఈఈ సౌమ్య,డిఈ హరీష్ బాబు,ఏఈ శివ,జిహెచ్ఎంసి ఎస్ఈ శంకర్ నాయక్,డిసి ఆనంద్,నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై సొంత ఖర్చు తో పదివేల జ్యూట్ బ్యాగుల పంపిణీ

### సంఘ సేవకులు వాసిలి చంద్రశేఖర్ వెల్లడి



**శేరిలింగంపల్లి,జూన్ 27 (వార్తాప్రభ):** సంఘ సేవకుడు, ప్రముఖ బిల్డర్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధించడం కోసం పర్యావరణాన్ని కాపాడేందుకు తన సొంత ఖర్చులతో పదివేల జ్యూట్ బ్యాగులను శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు కాలనీలలో పంపిణీ చేశారు.ఈ జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షుడు బాబు మోహన్ ముద్దంగుల మల్లేష్,మల్లేష్ యాదవ్,జనార్దన్ గౌడ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రుగొండ. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మిక సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఎస్సై శివరామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

### అధికారులతో కలసి పాదయాత్ర లో కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,జూన్ 27 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శనగర్,ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు,స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని,ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ మాట్లాడుతూ సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు.నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్,మాజీ కౌన్సిలర్ సోమదాస్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,ఆదర్శ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి,అడ్వకేట్ శ్రీనివాస్,నర్సింహారెడ్డి,రమేష్,అశోక్,పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం అనారోగ్యంతో బాధ పడుతున్నవారికి ఆర్థిక ఉపశమనం

**కుతుబుల్లాపూర్, జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సి.ఎం.ఆర్.ఎఫ్. పథకం ద్వారా మంజూరైన ఎల్.ఓ.సి. చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల సమక్షంలో ముగ్గురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.3,50,000/- విలువగల ఎల్.ఓ.సి. చెక్కులను లబ్దిదారుల కుటుంబసభ్యులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ సహాయం అవసరమైన వారికి సకాలంలో అందేలా చూసే ప్రయత్నంలో భాగంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ నిధుల ద్వారా లబ్దిదారులకు వైద్య చికిత్సలో ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం గౌరీష్, 125 డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, సురేందర్ రెడ్డి, కళ్ళెం శ్రీనివాస్ గౌడ్, రంజాన్ లు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం

విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వవైభవం వస్తుందా అంటే డౌట్ ఎందుకు అంటున్నారు టీడీపీ కూటమి పెద్దలు. నిన్నటికి నిన్నే జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమండ్రి సభలో మాట్లాడుతూ విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం కాకుండా నిలబెట్టామని చెప్పారు. అది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ వల్లనే సాధ్యపడింది అని అన్నారు.ఇపుడు చూస్తే పరిణామాలు అలాగే ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ లో బ్లాస్ట్ ఫర్నేస్ 3 తిరిగి ప్రారంభం అవుతోంది. ఇక చూస్తే ఇప్పటికే రెండు బ్లాస్ట్ పర్నేస్?లు పూర్తి ఆపరేషన్?లో కొనసాగుతున్నాయి. ఇపుడు మూడవ బ్లాస్ట్ ఫర్నేస్? ప్రారంభం అయితే కనుక పూర్తి సామర్థ్యానికి స్టీల్ ప్లాంటు సిద్ధమవుతుందని అధికారులు వెల్లడించారు.మరో వైపు చూస్తే కనుక ఈ మూడో బ్లాస్ట్ ఫర్నేస్?తో రోజుకు 20 వేల టన్నులకు పైగా స్టీల్ ఉత్పత్తి జరుగుతుందని తెలుస్తోంది. జూలై 9 నుంచి ఈ ఉత్పత్తి మొదలు అవుతుంది. కొద్ది నెలల క్రితం విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం 11 వేల 440 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిన సంగతి తెలిసిందే. ఆనాడే కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ని తొందరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.దానిని తగినట్లుగానే ఇపుడు అంతా జరుగుతోంది. దాంతో ఒక్కసారిగా విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి పెరగడమేకాకుండా దీంతో పాటుగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలుకూడా మెరుగుపడతాయని స్టీల్ ప్లాంట్ అధికారులు చెబుతున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పనిచేయడం మొదలైతే కనుక ప్లాంట్ పక్కాగా లైన్ లోకి వచ్చినట్లే అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాంట్రాక్ట్ కార్మికులను అయిదు వేల మంది దాకా తొలగించారని వారిని తిరిగి తీసుకోవాలని కోరుతున్నారు.అయితే ఉత్పత్తి సామర్థ్యం పెరిగితే తప్పకుండా తీసుకుంటామని ఉక్కు యాజమాన్యం చెబుతోది. దాంతో ఇపుడు మళ్ళీ చాలా మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు. ఈ విశాఖ ఉక్కుకి ప్రపంచ స్థాయిలోనే నాణ్యతా ప్రమాణాల విషయంలో మంచి పేరు ఉంది. దాంతో ఉత్పత్తి ఎంత పెరిగితే అంత మార్కెట్ ఉంటుంది. దాంతో విశాఖ ఉక్కు లాభాల బాటన పట్టేందుకు సైతం అవకాశం ఉంటుంది అని అంటున్నారు. ఇక విశాఖ ఉక్కులో అవసరమైనంత మేరకే సిబ్బందిని కానీ కార్మికులను కానీ తీసుకొవడంతో పాటు మరో వైపు వారితోనే ఉత్పత్తి పెంచడం ద్వారా లాభాలను గడించాలని ప్లాంట్ పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉంది. అనవసర ఖర్చులను అదుపు చేయడంతో పాటు అనుత్పాదక వ్యయాన్ని నియంత్రించడం ద్వారానే ప్లాంట్ కి మంచి మనుగడ ఉంటుందని అంటున్నారు. ఆ దిశగా ఇపుడు వేగంగా అడుగులు పడుతున్నాయి.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి ఆషాఢ మాసం సారె ఊరేగింపు

**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ )** శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆషాఢ మాసం సారె జూన్ 29 అనగా ఆదివారం మధ్యాహ్నం మూడుగంటలకు ఆర్టీసీ డిపో వద్ద పట్టణ ప్రముఖులు ఆర్యవైశ్య నేత , వాగ్దేవి విద్యా సంస్థ అధినేత బుస్సా సురేష్ (నేషన్ పంజాబీ బ్యాంక్ ) ఇంటి వద్ద నుండి ఊరేగింపు బయదేరునని శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారు తెలియజేసారు .ఈ కార్యక్రమంనకు బుస్సా సురేష్ , బియ్యం కిరాణా వర్త క సంఘ%శీ% అధ్యక్షులు పేరూరి నరసింహారావు, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర రావు ,ప్రముఖులు సంకా వెంకట్రావు , పెనుగొండ సంపత్ కుమార్, రామకృష్ణ, దాతల సహకారం తో ఏర్పాటు చేయటమైనదని. అమ్మ వారికీ సారె ఇవ్వదలిసిన వారు ఐటెమ్స్ పసపు, కుంకుమ, చీర, జాకెట్, పండ్లు, చలివిడి, గాజులు,పూలు, ఎవరికీ తోచ్చినది వారు ఇవ్వచ్చునని. , సారె ఊరేగింపు కోదాడ రోడ్డు పంజాబీ నేషన్ బ్యాంక్ వద్ద నుండి బయదేరునని. అయ్యప్ప దేవాలయం రోడ్డు కాకరపర్తి సోమేశ్వరరావు ను, కొత్త వెంకటేశ్వర స్వామి రోడ్డు పెనుగొండ రామ కృష్ణ ని బజాజ్ షోరూం మీదగా, సాయి బాబా దేవాలయం, గోల్డ్ షాప్ సెంటర్, సంకా వెంకట్రావు, దొగ్గుపర్తి సురేష్, యన్నకుల రాంబాబు ని, పెద్ద రామాలయం వీధి, అమ్మని కాలేజీ రోడ్డు, గోల్డ్ షాప్ సెంటర్, ముత్యాలమ్మ వీధి పేరూరి నరసింహారావు ని, మహాలక్ష్మి దేవాలయం వీధి చౌట రమేష్ ని ఆసక్తిగల వారు వారిని సంప్రదించగలరని.శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారు కోరారు.

## జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో కడప జిల్లాక్రీడాకారులకు పథకాలు

**బ్రహ్మం గారి మఠం, జూన్ 27 (వార్తప్రభ ):** జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు తృతీయ స్థానం సాధించారు ఈ పోటీలుఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లోని ప్రేమనంద ఆశ్రమంలో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు మంచి ప్రతిభ ను చూపి తృతీయ ఓవరాల్ ఛాంపియన్గా నిలిచినదని నిర్వాహకులు తెలిపారు ఈ పోటీలకు న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు

## కోపమే హానికరం



కాలనాగు కోపము
కాటేయును నేస్తము
ఆదిలోనే త్రుంచితే
ఎంతైనా మంచిదే
విలువైనది శాంతము
చేసుకొమ్ము పదిలము
లేకుంటే తప్పదు
జీవితాన నరకము
చిన్న చిన్న వాటికి
చిందించకు అనిశము
అమూల్యము జీవితము
చేసుకోకు వ్యర్థము
ప్రశాంతత అవసరము
అత్యంత క్షేమకరము
అది ఉంటే స్వర్గము
జీవితాలు ధన్యము

**గద్వాల సోమన్న,**
9966414580

# కలెక్టర్ కు ఘన సన్మానం అభినందనల వెల్లువ



**మచిలీపట్నం జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలందుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాకే గర్వకారణమని యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామునే జిల్లా కలెక్టర్ నగరంలోని గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్య నిర్వహించిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం యోగ గురువులు ఏపీ యోగాసభ సభ్యులు, అభ్యాసకులు, చిన్నారులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ కు మొక్కలు, పుష్పగుచ్చాలు,పూలు, పండ్లు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ గతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు జిల్లాలో పెద్దగా జరిగేవి కావన్నారు.జిల్లా కలెక్టర్ గత సంవత్సరం నుండి యోగ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మానసిక, శారీరక దృఢత్వం కోసం యోగా శిక్షణ తరగతుల్లో స్వయంగా పాల్గొనడమే కాకుండా ఉద్యోగులను సైతం భాగస్వాములుగా చేశారన్నారు.నిత్యం యోగా సాధన చేస్తూ యోగాకు బహుళ ప్రాచుర్యం కల్పించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు.జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు చోట్ల మంగినపూడి బీచ్, గుడివాడ, కూచిపూడి, ఘంటసాల మోపిదేవి, నాగాయలంక లలో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ముఖ్యంగా ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడి లో కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి జిల్లా కలెక్టర్ ప్రశంసలందుకుని వారి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని ఇటీవల అందుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ చేసిన కృషికి మంచి గుర్తింపు లభించిందన్నారు. దేశంలో ఎక్కడా చేయనివిధంగా నాగాయలంకలో జలయోగ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించి జాతీయస్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన యోగా కార్యక్రమాల జాబితాలో చోటు చేసుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సభ సభ్యులు వడ్డీ శ్రీనివాసు, ట్రస్టీ యారా జగన్మోహన్రావు, సమాచార శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ ఏవో మానేపల్లి శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ పి రాము, అశోక్ మాస్టారు, ఆర్ డి ప్రసాద్ జర్నలిస్ట్ మహేష్ కమ్మిలి లక్ష్మి సునంద రేఖ రంజిత రాజకుమారి పలువురు అభ్యాసకులు పాల్గొన్నారు.

# ఆక్వా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని ఆక్వా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో మత్స్య, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి, డ్రైనేజీ శాఖల అధికారులతో ఆక్వా పరిశ్రమల సమస్యలపై చర్చించారు.జిల్లా తీర ప్రాంతం పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా సాగవుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో రొయ్యలను ప్రాసెస్ చేసే యూనిట్లు దాదాపు 7 ఉన్నాయని, రొయ్యలను ప్రాసెస్ చేయడానికి వినియోగించిన నీటిని సాగునీటి కాలువలకు పంపించేందుకు అనుమతించాలని ఆక్వా పరిశ్రమ పారిశ్రామికవేత్తలు కలెక్టర్ ను కోరారు. శుద్ధి చేసిన నీటినే కాలువలకు వదిలేవారమని, కొంతమంది రైతులు నుంచి వ్యతిరేకత రావడంతో నీటిని బయటకు పంపేందుకు తాము అవస్థలు పడుతున్నామని తెలిపారు. వాస్తవానికి శుద్ధి చేసిన నీటినే బయటకు పంపుతామని, ఆ నీరు పొలాలకు సైతం వినియోగించుకోవచ్చని, ఆ విధంగా కొంతమంది రైతులు ఆ నీటిని వారి నారుమడులకు కూడా వాడుకునేవారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలో సంబంధిత



పరిశ్రమలను సందర్శించి నీటిని పరిశీలిస్తామన్నారు. మత్స్య, వ్యవసాయ శాఖ అధికారులు నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షించాలని సూచించారు. వచ్చిన ఫలితాలను బట్టి తగు నిర్ణయం తీసుకుంటామని పారిశ్రామికవేత్తలకు తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, మత్స్య శాఖ అధికారి నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీనివాసరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మనోహర్ రావు, ఆక్వా పరిశ్రమల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వరదల సంసిద్ధతపై రెవెన్యూ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో సంభవించిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. ఈ క్రమంలో ఆయన బందరు, ఉయ్యూరు, గుడివాడ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారా అని ముగ్గురు ఆర్డీవోలను ఆరా తీయగా, ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ముఖ్యంగా తీర ప్రాంతంలోని లంక గ్రామాల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, వారి పశువులను వదిలిపెట్టి పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉండరని, పరిస్థితులను వారికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై చర్చించాలన్నారు.విపత్తుల సమయంలో అవసరమైన లైఫ్ జాకెట్లు, ఇసుక బస్తాలు, తాళ్లు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, దోమతెరలు తదితర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చివరి క్షణంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు




పెద్ద మొత్తంలో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు విక్రయించే వారి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.కాలువలు, చెరువులకు పడిన గండ్లను గుర్తించి తక్షణమే కట్టలను బలోపేతం చేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, డీఎస్ఓ వి పార్వతి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలను గుర్తింపు రద్దు చెయ్యాలి.

### కృష్ణాజిల్లా డి ఈ ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి
### ఎం సాయికుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మచిలీపట్నం జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మడం ఎటువంటి గుర్తింపు లేకుండా కళాశాలలు నడుపుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూఅఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏ ఐ ఎస్ ఎఫ్) పెట్రియాటిక్ డెమోక్రటిక్ మూవ్మెంట్ కృష్ణాజిల్లా నాయకత్వం ఆద్వర్యంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక మచిలీపట్నంలో ఉన్న కలెక్టర్ కార్యాలయం లో ఉన్న డీఈవో ఆఫీస్ ఎదుట విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్, పిడిఎం కృష్ణాజిల్లా కన్వీనర్ ప్రముఖ న్యాయవాది నున్న అరవింద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఎటువంటి అనుమతులు పొందకుండా పాఠశాలలు నడుపుతూ వారు చెప్పిన ఫీజులు కట్టాల్సిందే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మరి ముఖ్యంగా కృష్ణాజిల్లా నడి ఒడ్డున ఉన్న మచిలీపట్నంలో వర్షం పడితే పుట్టగొడుగులు ఎట్లా పుట్టుకొస్తాయో ఆ విధంగా ప్రతి సందుకు పది పాఠశాలలో కళాశాలలో పుట్టుకొస్తున్నాయి వాటికి ఎటువంటి అనుమతులు లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన జీవో నెంబర్ వన్ తుంగలో తొక్కి పాఠ్యపుస్తకాలు నోటి పుస్తకాలు యూనిఫామును పేరుతో వేలకవేల రూపాయలు విద్యార్థుల దగ్గర నుంచి దోచుకుంటున్నారు. కానీ విద్యాశాఖ అధికారులు ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించి ప్రతి ఒక్క కళాశాలలో తనిఖీలు నిర్వహించాలని విద్యార్థులు పక్షాన డిమాండ్ చేస్తున్నాము లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్ బాబు నాయకులు సిద్దు, ప్రిన్స్ , రోహిత్, హుస్సేన్, హసేన్, మౌనిష్, భార్గవ్, సాహిత్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కొండపల్లి కాలేషా వలి బాబా ఉరుసు



**ఇబ్రహీంపట్నం, జూన్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్టణం లో కుమ్మరి వీధిలో వేంచేసి ఉన్న హజ్రత్ కాలేషా వలి బాబా దర్గా ఉరుసు గురువారం రాత్రి ముగిసింది. బుధవారం అర్ధరాత్రి గంధం మహోత్సవం నిర్వహించారు. ముజావర్ల ఇంటి నుండి ఊరేగింపుగా అర్ధరాత్రి గంధం దర్గాకు చేరింది. బాబా వారికి చాదర్ మరియు గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గురువారం రాత్రి దీపారాధన తో ఉరుసు మహోత్సవం ముగిసింది. బాబా దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దర్గా కమిటీ సభ్యులు.

## పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ను కలిసిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ను విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.మే నెలలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి వైద్యుల సూచనలు మేరకు విశ్రాంతి తీసుకున్నారు. తిరిగి కోలుకున్న ఆయన విజయవాడ రావడంతో తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విష్ణుకుమార్ రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

## ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు కే బి ఎన్ ఉచిత శిక్షణ

**విజయవాడ పశ్చిమ, జూన్ 27:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు కేబిఎన్ కళాశాలలో ఈనెల 30వ తేదీ (సోమవారం) నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న కె.బి.ఎన్. కళాశాల ఇంటర్ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ టెక్కెం విజయ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ లోని అన్ని గ్రూపు సబ్జెక్ట్ లకు శిక్షణ ఇస్తామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. శిక్షణకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7995250842 / 8106158174 నంబర్లలో సంప్రదించాలని కోరారు

## యోగా గురువు రాందేవ్ బాబాను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ టూరిజం కాంక్లేవ్ - టెక్ ఏ.ఐ 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ విచ్చేసిన యోగా గురువు రాందేవా బాబాను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మురళీఫార్చ్యూనర్ హెూటల్ లో కలిసిన రాందేవ్ బాబును ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు.అనంతరం వీరిద్దరూ విజయవాడను ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే పలు అంశాలపై చర్చించుకున్నారు.

## కుటుంబ సాధికారత సర్వే ని చేపట్టాలని సిపిఐ పార్టీ వినతి



**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ)**మండలం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి సిపిఐ పార్టీ పట్టణ సమితి వినతిని సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబ సాధికారత సర్వే మ్యాపింగ్ గత ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం చేసిందన్నారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను అందించాలనే ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలనగా,అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు చాలామంది అర్జీలు పెట్టుకున్నారన్నారు.కుటుంబ సాధికార సర్వే చేయకపోవడంతో వివాహం అయిన వారు వారి తల్లిదండ్రుల కుటుంబ సాధికారసర్వేలో మ్యాపింగ్ చేసి ఉండటంతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డు లో సభ్యులను చేర్చడం, తొలగించడం ఆప్షన్ లేకుండా పోవడంతో పలు రకాల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సాధికార సర్వే మ్యాపింగ్ ని చేసి కొత్త రేషన్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జగ్గయ్యపేట పట్టణ సమితి సభ్యులు షేక్ కరీం,మెటికల శ్రీనివాసరావు,ట్రాలీ ఆటో డ్రైవర్స్ వర్కు సభ్యులు యం మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నిత్య అన్నప్రసాదముకు లక్షా నూట పదహారు రూపాయలు విరాళం.



**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ)** తెలంగాణ రాష్ట్రము, సూర్యపేట జిల్లా, కాపుగలు గ్రామానికి చెందిన ముత్తవరపు వెంకటరమణ - ప్రదీప్ గదంపతులు వారి కుమార్తెలు రిషిత- తీర్థశ్రీ పేర్లు మీద తిరుమల గిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నిత్య అన్నప్రసాదముకు 1,00,116/- (లక్షా నూట పదహారు) రూపాయలు విరాళం శుక్రవారం అందజేశారు.వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. అనంతరంవారికి ఆలయ సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్త మండలి చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి

● అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కృషి ● స్పోర్ట్స్ అథారిటీకి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సహకరిస్తుంది ● గత ఐదేళ్లలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం ● మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో 421 ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రభుత్వం ● క్రీడాకారుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
● శాప్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, శాప్ ఛైర్మన్ రవినాయుడు







**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో క్రీడల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని, దానిలో భాగంగా అమరావతి వేదికగా 2500 ఎకరాల్లో అత్యద్భుతమైన స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శాప్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడాశాఖామంత్రి ఎమ్.రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు, శాప్ ఛైర్మన్‌తోపాటు శాప్ డైరెక్టర్లు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్లుగా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, ఎస్.సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ.రమణారావు, ఎండీ రమేష్ కుమార్‌లతో క్రీడాశాఖామంత్రి ప్రమాణం చేయించగా సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శాప్ డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు.

**ఏపీ స్పోర్ట్స్ పాలసీ భేష్** ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి, యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య రూపొందించిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయన్నారు. క్రీడల్లో రాజకీయాలు వద్దని, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వైసీపీ నాయకులు క్రీడాస్ఫూర్తిని దెబ్బ తీసేలా రాజకీయాలను పెంచి పోషించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని రూపొందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. నూతనంగా నియమితులైన డైరెక్టర్లు క్రీడలను అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలలోనూ క్రీడలు ఆడేందుకు వసతులు కల్పించేలా నారా లోకేష్ ప్రణాళిక రూపొందించారన్నారు. త్వరలో శాప్ ఆధ్వర్యంలో విజయవాడలో ఫెస్ట్ నిర్వహించనున్నామన్నారు. అమరావతి వేదికగా త్వరలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ రానుందని, ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతుందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ లోని ఒలింపిక్ పార్క్ తోపాటు పెద్ద పెద్ద స్పోర్ట్స్ సిటీలను పరిశీలించేందుకు స్వయంగా వెళ్తారని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి శాప్‌తో కలిసి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. 26 జిల్లాలకు క్రికెట్ గ్రౌండ్స్ తయారు చేయటమే లక్ష్యంగా ఏసీఏ పనిచేస్తుందన్నారు. అదనంగా ఏసీఏ కి వున్న నెల్లూరు, కర్నూల్ గ్రౌండ్స్ లో ఇతర క్రీడలకు కావాల్సిన విధంగా గ్రౌండ్స్ తయారు చేస్తామన్నారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో ప్రతి జిల్లాలో స్టేడియాలు వుండే విధంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

**రాజకీయాలకు అతీతంగా క్రీడాభివృద్ధి** రాజకీయాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళు ంతుందని క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. 20ఏళ్లుగా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నవారిని శాప్ డైరెక్టర్లుగా నియమించడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో భాగంగా రాజకీయ ప్రమేయం లేకుండా స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏపీలో క్రీడల అభివృద్ధి వేగవంతమైందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కలిసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. శాప్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని, క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**క్రీడాకారుల భవిష్యత్తే ముఖ్యం** క్రీడాకారుల భవిష్యత్తే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమని, ఆ దిశగా క్రీడాకారులకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సమిష్టి కృషితో ఏపీలో క్రీడారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడలను మరింత బలోపేతం చేసేందుకు శాప్ పాలకమండలి సాయశక్తులా కృషి చేస్తుందన్నారు. క్రీడలను ప్రోత్సహించే వ్యక్తులను శాప్ డైరెక్టర్లుగా నియమించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద్, విజయనగరం రీజనల్ ఆర్టీసీ ఛైర్మన్ దన్నుదొర, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, స్టేట్ ట్రైబల్ ఎడ్వయిజరీ కమిటీ సభ్యులు ధారూ నాయక్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొని శాప్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 26 (వార్తప్రభ)** మండలం ముక్త్యాల గ్రామంలో గల కాహన్స్ ఫార్మా కంపెనీలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ. మన రక్తంతో ఎవరో ఒకరి ప్రాణాలు నిలబడతాయి. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి. యువత ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి. ఆరోగ్యవంతులైన ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయడం అవసరం. రక్తదానం చేయడం వల్ల శరీరానికి కూడా లాభాలే ఉన్నాయి. మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి ు మన రక్తం. తల సేమియా వ్యాధి వారికి వారానికి ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది అటువంటి అప్పుడు బ్లడ్ చాలా అవసరం ప్రమాదాలు సర్జరీలు కావచ్చు బ్లడ్ చాలా అవసరం పడుతుందన్నారు. బ్లడ్ ఇవ్వడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు, దీనిమీద అవగాహన లేక, అవకాశం లేక చాలామంది ముందుకు రాలేకపోతున్నారు అన్నారు. తాను కాలేజీలో చదువుకునే రోజుల్లో నుంచి 2016 వ సంవత్సరం వరకు 50 సార్లు పైగా రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. అంతేకాక తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) తో కలిసి హైదరాబాదులోని రెడ్ క్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాహన్స్. రాకెం గా ఉన్నప్పుడు జగ్గయ్యపేట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట తరువాత డయాలసిస్ సెంటర్ విజయవాడలోనే ఉందన్నారు. గతంలో ఉన్న మేనేజ్మెంట్ వారు ఆ విధంగా సహకరించారు. కోహన్సు వారు కూడా సహకరించి జగ్గయ్యపేటలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యులకు, కాహన్స్ ప్రతినిధులకు, ఉత్సాహంగా పాల్గొన్న దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సంస్థకు చెందిన రవికుమార్, కాహన్స్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, మురళీధర్, సురేష్ మరియు కర్లపాటి శ్రీనివాసరావు, మల్లెల కొండయ్య, రాటకొండ శేషగిరి, పాతలోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం.



**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ)** పట్టణంలోని పీ ఎం టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా టిబి ప్రోగ్రాం (క్షయ వ్యాధి) నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీబీ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ డాక్టర్ నాగరాణి విద్యార్థులకు క్షయ వ్యాధి యొక్క లక్షణాలు టెస్టింగ్ మరియు చికిత్స విధానం జాగ్రత్తలు వంటివి వివరించారు. ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం కలిగి ఉండటం, బరువును కోల్పోవడం, ఆకలి మందగించడం, దగ్గినప్పుడు ఉమ్మి ద్వారా కళ్ళే పడటం, చాతిలో నొప్పి ఉండడం ఇంటి లక్షణాలు కలిగి ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్ష ఎక్స్ రే సెయింట్ ఫ్రం ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు గుండెపాగా నిక్సన్, టిబి సూపర్వైజర్ ఎస్ నాగరాజు, ఏఎన్ఎం రమణ, ఆశ వర్కర్లు షేక్ హుస్సేన్ బీ, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండ ప్రాంతాల్లో పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలి.

విజయవాడ నగర సీపీఐ కార్యదర్శి జి.కోటేశ్వరరావు.





**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండ ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 46వ డివిజన్ రామరాజ్య నగర్ లో కొండ ప్రాంతంలోని ఇంటి చర్యలు విరిగిపడి బాబురావు అనే వారి ఇంటి పై పడటంతో వెల్డింగ్ స్లాబ్, కొంత ఇంటి బిల్డింగు ధ్వంసం అయింది, బిల్డింగ్ కింద ఉన్నటువంటి స్కూటర్, వాషింగ్ మిషన్, మరియు ఇతర వస్తువులు పై విరిగిపడిన చర్యలు పడటంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి, ఈ ప్రమాదం సంభవించిన విషయాన్ని స్థానికులు సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తెలియజేయగా, వెంటనే తాసిల్దార్ మరియు ఇతర అధికారులకు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించమని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, నగరపాలక సంస్థ అధికారులను కోరారు, అలాగే ఆస్తి నష్టం సంభవించిన వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సందర్శించిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, స్థానిక పార్టీ నాయకులు ఎర్రసాని జోసెఫ్ తదితరులు ఉన్నారు.

## అత్యంత వైభవంగా జగన్నాధుని రథోత్సవం

అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన భక్తులు

హరినామ సంకీర్తన లతో పులకించిన పురవీధులు



**విజయవాడ పశ్చిమ, జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాధుని రథయాత్ర కన్నులపండువగా జరిగింది. హరినామ సంకీర్తనలతో పురవీధులు పులకించాయి. వేలాదిమంది భక్తులు రథయాత్ర కి బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం మధ్యాహ్నం విద్యాధరపురంలోని సితార గ్రౌండ్స్ వద్ద నుంచి జగన్నాధుని రథయాత్ర ప్రారంభమవగా వేలాదిమందిభక్తులు విచ్చేసి రథంపై కొలువున్న ఉత్సవమూర్తులను తిలకించి పునీతులయ్యారు. రథయాత్రకు ముందుగా కళాకారుల నృత్యప్రదర్శలు భక్తులను అలరించాయి. హరినామ సంకీర్తనలతో రథయాత్ర బయలుదేరగా ఇస్కాన్ విజయవాడ మందిరఅధ్యక్షులు చక్రధారి దాస్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు తదితరులు రథం వెంట వున్నారు. సితార గ్రౌండ్స్, స్వాతిథియేటర్ రోడ్డు, దుర్గగుడి, రథం సెంటర్, వినాయకుడి గుడి మీదుగా సీతమ్మవారి పాదాల వరకూ రథయాత్ర జరిగింది. దారి పొడుగునా భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు విదేశీభక్తులు కూడా ఈ రథయాత్రలోపాల్గొని జగన్నాధుని కీర్తించడం జరిగింది. జగన్నాధుని రథయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేసారు.

## ప్రజాస్వామ్యం కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం మొహరం పండుగ

● కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ● ఇస్లాం నూతన సంవత్సరం సందర్భంగా షాబూఖారీ లంగర్ ఖానాలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్, వైస్ చైర్మన్





**ఇబ్రహీంపట్నం, జూన్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజాస్వామ్యం కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం మొహరం అని తెలిపారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఇస్లాం నూతన సంవత్సరం మొహరం పండుగ సందర్భంగా షాబూఖారీ లంగర్ ఖానాలో శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్లు చుట్టుకుదురు శ్రీనివాస్, కరిమికొండా శ్రీలక్ష్మి హాజరయ్యారు. హజరత్ సయ్యద్ షాబుఖారీ ఆస్థాన పీఠాధిపతులు అల్తాఫ్ బాబా వారిని ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం లంగర్ ఖానాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ధర్మం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మహమ్మద్ ప్రవక్త వంశీయులు చేసిన పోరాటంలో అసువులు బాసిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మొహరం పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. మొహరం సందర్భంగా పంజాల వద్ద ప్రతినిత్యం సానిటరీ పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అప్సర్, మహబూబ్, దాసు, శీను తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పురపాలక సంఘానికి నిధుల వరద



**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ)** మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. పలు రకాల గ్రాంట్లు విడుదల పనుల ఆమోదించిన కౌన్సిల్ సమావేశం. ఏపీ సి ఆర్ డి ఏ నుంచి క్రిటికల్ ఎంప్లాస్ ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ కింద జగ్గయ్యపేట పురపాలక సంఘానికి మంజూరు చేసినమూడు కోట్ల 68 లక్షల 87 వేల రూపాయల నిధులతో చేపట్టనున్న 31 పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిన కౌన్సిల్. అమృ త్ 2.0 ప్రాజెక్ట్స్ వాటర్ యాక్షన్ ప్లాన్ కింద జగ్గయ్యపేట పురపాలక సంఘంలో బలహీన వర్గాలు కాలనీలకు మంచినీటి సరఫరా సౌకర్యాల కల్పనకు 11.27 కోట్లు మంజూరు. అమృత్ 2.0 ప్రాజెక్ట్స్ వాటర్ ఆక్షన్ ప్లాన్ ద్వారా జగ్గయ్యపేట పురపాలక సంఘానికి ఊర చెరువు అభివృద్ధి నిమిత్తం 3.9 కోట్లు మంజూరు. 15వ ఆర్థిక సంఘం 2023- 2024 సంవత్సరానికి అన్ టైడ్ గ్రాంట్ 86,19,664 లు, టైడ్ గ్రాంట్ కింద 1,29,29,490 రూపాయలు మంజూరు. పురపాలక సంఘ పరిధిలోని వివిధ వార్డుల్లో వీధి దీపాల సమస్య పరిష్కారానికి రూ. 9. 62 లక్షల రూపాయలతో ఎల్ఇడి లైట్ లు, ఇతర పరికరాలు తెప్పించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

## మున్సిపల్ వర్కర్స్‌వైస్ చైర్మన్ శ్రీలక్ష్మీ

**ఇబ్రహీంపట్నం, జూన్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి నూతన మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన కరిమికొండ శ్రీలక్ష్మీ కు మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలు వేసి సత్కరించారు. మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మెలో కార్మికుల పక్షాన నిలబడి నేనున్నానంటూ ధైర్యం చెప్పారని గుర్తు చేశారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలబడే నిస్వార్థ నిబద్ధత కలిగిన రాజకీయ మహిళా నాయకురాలు శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మేస్త్రిలు బి శ్రీను , మధు , మున్సిపల్ వర్కర్స్ నాయకులు రమణ నవీన్ ,రత్నారావు , సూర్యలక్ష్మి , అర్జున్ రెడ్డి, రాజేష్ , రాజు , లోవరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటికే రేషన్



**ఇబ్రహీంపట్నం, జూన్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** 65 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరకుల పంపిణీని నాలుగు రోజులు ముందుగానే అధికారులు ప్రారంభించారు. నెల ప్రారంభానికి ముందుగానే సరకులు లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో 26 నుంచి 30వ తేదీలోపు వృద్ధు లకు సరకులు ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని ఆదే శాలు జారీ చేశారు. దీంతో ఇబ్రహీంపట్నం మండలం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులకు సరకులు పంపిణీ జరుగుతుంది. కొండపల్లిలో దివ్యంగుడైన 13వ రేషన్ షాపు డీలర్ నరసింహారావు డీలర్లు వయో వృద్ధులకు, దివ్యాంగులకు శుక్రవారం నాడు రేషన్ సరకు

# పశ్చిమ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తా

**ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తనపై నమ్మకంతో 47 వేల మెజారిటీ ఇచ్చి గెలిపించిన పశ్చిమ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలతో మమేకమై ముఖాముఖి చర్చలు జరిపారు. చిట్టినగర్ లోని మోతి మసీద్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి , టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , దుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఏడాది పాలనలో పశ్చిమ నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగ ,ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవినీతికి తావు లేకుండా చందాలు, దందాలు లేకుండా రాజకీయాలకతీతంగా నిస్వార్ధంగా సేవలందిస్తున్నామని తెలిపారు. వైసీపీ కార్పొరేటర్లు సహకరించడం పోవడం వలన అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు ఎన్నికలవరకే ప్రత్యర్థులని తర్వాత అందరూ ఒకటేనన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరికి సమన్యాయ పాలన అందించడమే తన లక్ష్యమన్నారు. 22 డివిజన్లలో సుజనా మిత్రా కోఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారుత్వరలోనే సుజనా న్యాయ మిత్రా లను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సహాయం అందేలా చూస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి ప్రధాని మోడీ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం తో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలను అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సుజనా చౌదరి భావోద్వేగంగా ప్రసంగించారు. టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో పశ్చిమ లో 47 వేల మెజారిటీ సాధించిన మొదటి వ్యక్తి సుజనా చౌదరి అన్నారు .పశ్చిమ లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిస్తూ విద్యా, వైద్యం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి ప్రణాళికలను సుజనా చౌదరి రూపొందిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఇటీవల సీఎం చంద్రబాబును కలిసినప్పుడు పశ్చిమ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కూటమినేతలకు సుజనా చౌదరి అందిస్తున్న సహకారం గురించి తెలియజేశామన్నారు. 175 నియోజకవర్గాల్లో పశ్చిమ నియోజకవర్గం సుజనా నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళు తుందన్నారు. ఏడాది కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుజనా చౌదరి బాధితులకు రూ 2 కోట్ల కు పైగా చెక్కులను అందించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరికి సమాన గౌరవం ఇస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్,మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మారుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు ఎన్డీఏ కూటమి నేతలు కోగంటి రామారావు,పోతిన భేసు కంటేశ్వరుడు, రెడ్డిపల్లి రాజు, పైలా సురేష్ బెవర మురళి,నాగోతి రామారావు, పడాల గంగాధర్, మల్లెపు విజయలక్ష్మి, ఒమ్మి అన్నపూర్ణ,వేవిన నాగరాజు, రుద్రపాటి వెంకటేష్, పచ్చిపులుసు శివప్రసాద్, రేగళ్ల లక్ష్మణరావు,గన్నవరపు శ్రీనివాసరావు, ఆకుల రవిశంకర్ సారిపల్లి రాధాకృష్ణ, దేవిన హరిప్రసాద్, లోకేష్, అవ్వారు బుల్లబ్బాయి, బ్రహ్మారెడ్డి, మైనంపాటి రమేష్, పచ్చవ మల్లికార్జున, మంగళపురి మహేష్, వేంపలి గౌరీ శంకర్,సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రూ 7 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తా.ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గంలోని మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే విద్య, వైద్యం, ఆరోగ్య పరంగా సేవలందిస్తున్న సుజనా డ్రైనేజీల ఆధునీకరణకు శ్రీకారంచుట్టారు. దశాబ్దాలుగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం పశ్చిమలోని 43%ు%45 పరిధిలో మూడువేల 550 మీటర్లు, 54%ు%55 డివిజన్ల పరిధిలో 1050 మీటర్లు, 39%ు%44 డివిజన్ల లో 1270 మీటర్లు పొడవైన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం 7 కోట్ల రూపాయల అంచనాల నిధులతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ ల, అభివృద్ధి పనులకు కూటమి నేతలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు . పశ్చిమ లోని డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచడానికి రూ 7 కోట్ల నిధులతో స్ట్రామ్ వాటర్ డ్రైన్లకు, నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను సుజనా ఆదేశించారు. మొదటి ఏడాది పాలన అనుకున్న స్థాయిలో సంతృప్తినివ్వలేదని రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పాలనను అందించడమే తన లక్ష్యమన్నారు. ప్రమాదంలో గాయపడినప్పుడు కూటమి నేతలు,పశ్చిమ ప్రజలు చూపిన అభిమానం మరువలేనిదన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎవరికి ఏ సమస్య ఉన్నా నిత్యం ఎన్డీఏ కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ సురేఖ, డీ ఈ పురుషోత్తం, డీ ఈ కరుణాకర్, ఏ ఈ లు ఖలీల్ భాష, శ్రీనివాసరావు, రామకృష్ణ,టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, కోగంటి రామారావు , కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, అర్షద్ ,ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) గుడివాడ నరేంద్ర రాఘవ, మరుపిల్ల రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మహాదేవు అప్పాజీరావు ,మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, మొరబోయిన రాంబాబు, పగడాల కృష్ణ,బొల్లేపల్లి కోటేశ్వరరావు, వై విశ్వేశ్వరరావు,యేదుపాటి రామయ్య, శివాజీ ముదిరాజ్, పైలా సురేష్, బెవర మురళి, రెడ్డి పల్లి రాజు, షేక్ అబ్దుల్ అజీజ్, దుర్భేశుల హుస్సేన్ , నున్న కృష్ణ ,దీటి ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండవల్లి పోలీస్ స్టేషన్ తురుమల లో ఏర్పాటుకు అంగీకారం.



**మండవల్లి జూన్ 27 (వార్తా ప్రభ)** మండవల్లి తరుముల మాకు అభ్యంతరం లేదు మండవల్లి పోలీస్ స్టేషన్ తరుముల కాలనీ సామాజిక స్థలంలో నిర్మించడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పలువురు లబ్ధిదారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండవల్లి నాగ సుబ్రహ్మణ్య కళ్యాణ వేదిక వద్ద నాయకులు, వార్డు మెంబర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. మండవల్లి పోలీస్ స్టేషన్ మండవల్లిలోనే ఉండాలంటూ అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఇంతకుముందే తీర్మానం చేశారు. దీంతో పలు స్థలాలను పరిశీలన అనంతరం స్థల సమస్య కారణంగా మండవల్లి తరువుముల 2006లో పేదల కేటాయించిన కామన్ సైట్ సామాజిక అవసరాలకు ఏర్పాటు చేసిన స్థలంలో 20 సెంట్లు భూమిని పంచాయతీ కేటాయించింది. దీనిపై ఇళ్ల స్థలాలు కేటాయించిన లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి పాఠకులకు విధితమే. దీనిపై లబ్ధిదారులంతా అక్కడ నివాసయోగ్యంగా భూమిగా మార్చి ఇల్లు నిర్మించుకునేలాగా సహాయం చేయాలని కోరారు. అక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం ఎలాంటి అభ్యంతరం లేదని బుద్ధుల రాముడు తెలిపారు. పంచాయతీ తీర్మానంపై వస్తున్న ఆరోపణలను నివృత్తి చేయడానికి పంచాయతీ వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ధ్రువీకరించారు. 5వ వార్డు మెంబర్ అడపా జానీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రోడ్డు పక్కన అందరికీ అందుబాటులో ఉండడం వల్ల ప్రమాదాల్లో బాధితులకు త్వరితగతిన సాయం అందించడానికి వీలు పడుతుందని తెలిపారు. 29 గ్రామాలకు చేరుకోవడానికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడివాడ చిట్టిబాబు, శివాలయం చైర్మన్ గుడివాడ బాలాజీ, యార్లగడ్డ శంకర్, వీరవల్లి శివయ్య, మెండ సురేష్ బాబు, 7వ వార్డు మెంబర్ గుడివాడ మురళి,12వ వార్డ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, 1వ వార్డు మెంబర్ ఆగళ్ళు సత్యనారాయణ, లబ్ధిదారులు బొత్స వసంత,కొండపల్లి ఇమ్మానుయేల్, మోదుగుమూడి మణికుమారి, కందుల ధనలక్ష్మి, కందుల కొల్లయ్య, దూసనపూడి నాంచారయ్య, బళ్ళారి ఆంజనేయులు, బొమ్మనబోయిన రాజేష్, నల్ల వెంకటేశ్వరరావు, ఇజ్జునేని అజాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కాంచనపల్లి కనకాంబ ట్రస్ట్ చెందిన పాత పెంకుటిల్లును అద్దెకిచ్చేందుకు బహిరంగ వేలం

**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ఉన్న విజయేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం శ్రీ కాంచనపల్లి కనకాంబ ట్రస్ట్ కి చెందిన పెంకుటిల్లు ని అద్దెకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ట్రస్ట్ ఈవో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంపాటలో ఎన్ రజిని హెచ్ మొత్తంలో అద్దె చెల్లించుటకు పాడుకున్నారు. దీంతో అద్దె లీజు ఖరారు చేస్తూ అనుమతి కొరకు ఉన్నత స్థాయి అధికారులకు ఈవో వెంకటరెడ్డి నివేదిక పంపారు. ఇదేవిధంగా పాతబస్తీలోని శ్రీ పారేపల్లి రామానుజ కూటం చెందిన పాత పెంకటింటిని అద్దెకిచ్చేందుకు బహిరంగ వేలం పాట ఈఓకే వెంకట్ రెడ్డి నిర్వహించారు. ఈ వేలం పాటలో 6200 అది చెల్లించేందుకు ఎత్తు మొత్తములో పాడుకున్న వారికి అద్దె ఖరారు చేశారు. ఈ నివేదికలో ఖరారు చేయవలసినదిగా వెంకటరెడ్డి ఉన్నత స్థాయి అధికారులకు అనుమతి కోసం పంపారు. రెండు ట్రస్టులకు ఈవో కే వెంకట్ రెడ్డి. రెండు బహిరంగబలం పాటలను ఆయనే నిర్వహించారు.

## అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జయ మంగళ.



**: కైకలూరు జూన్ 27 (వార్తా ప్రభ)** అంబేద్కర్ కోనసీమ జిల్లా. అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ తో పాటు ఆలయ అధికారి ఈవో ప్రసాద్, ఆముదాలపల్లి వీరబ్రహ్మం, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి లో హెలన్ కిల్లర్ 145వ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి :జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హెలన్ కిల్లర్ 145వ జయంతి వేడుకలు మల్కాజిగిరి జి ఎచ్ ఎం సీ కార్యాలయం వద్ద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో హెలన్ కిల్లర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ అధితిగా ఎం ఆర్ పి ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిపరపు. లక్ష్మణ్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపగా. రాంచంచందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాడేపల్లి. శివకుమార్ మాదిగ, జిహెచ్ఎంసీ (వి ఆర్ పి ) దసరి. బాబు హెలన్ కిల్లర్ హరి చిత్ర పటానికి పూల వేసి నీవల్లర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ హెలన్ కి కళ్ళు కనబడకపోయినా, మాటలు రాకపోయినా, చెవులు వినపడకపోయినా ఏ మాత్రం అధైర్య పడకుండా పి జి వరకు చదువుకొని ఎంతోమంది వికలాంగులకు ఒక స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. 1951లో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రపంచంలో ఉన్న వికలాంగుల కోసం ఎన్నో సేవలు చేశారు. ఈ రోజు అమ్మే కృషి వాళ్ళ ఎంతోమంది ఉన్నతమైన స్థానాలు వికలాంగులు ఉన్నారు. అలాంటి వారి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యకమంలో వికలాంగుల నాయకులు కె బి జయహరి పి. రాములు యాదవ్ జి శోభ ఆర్. జ్యోతి ఎస్. గణేష్ ఎస్. కీర్తి చిన్న. రవి బి. లక్ష్మి జె. విజయకుమార్ రజిత సుశీల నగేష్ మాసపాక. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో కన్నుల విందుగా శ్రీ జగన్నాథ రథయాత్ర



**విజయవాడ పశ్చిమ జూన్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈరోజు ఇస్కాన్ విజయవాడ వారు" శ్రీ జగన్నాథ రథయాత్ర "ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సితార గ్రౌండ్స్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం రథపూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం సాయంత్రం రథయాత్ర వేలాది మంది భక్తులు,కళాకారుల బృందాలతోనూ ఇతర రాష్ట్రాల, దేశ విదేశీయ భక్తులతోనూ సితార గ్రౌండ్స్ దగ్గర ప్రారంభమైన రథయాత్ర శివాలయం సెంటర్, స్వాతి థియేటర్ మీదుగా కుమ్మరి పాలెం సెంటర్ రథం సెంటర్ దాటుతూ సీతమ్మ వారి పాదాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుండిచా మందిరం వద్దకు చేరుకుంది. సుమారు 6 కి.మీ 4 గంటల రథయాత్ర, వేలాదిమంది భక్తులతోనూ, విద్యార్థులతోనూ జగన్నాథుడు బలభద్రుడు సుభద్ర దేవి వేంచేసి ఉన్న రథము కన్నుల విందుగా పురవీధుల్లో నడుస్తుండగా భక్తులు రోడ్లమీద రంగవల్లులతోనూ, ముగ్గులతోనూ స్వామివారిని ఆహ్వానిస్తూ వీధులను అలంకరించారు. రథం కొనసాగినంతసేపు ప్రముఖ రాజకీయ వేత్తలు, పారిశ్రామిక వేత్తలు, నగర ప్రముఖులు మరియు భక్తులు చీపురులతో వీధులను తుడుస్తూ, పూలు జల్లుతూ భగవంతుని స్వాగతించారు.



తమ షాపుల ముందు మరియు గృహాల ముందు వచ్చిన జగన్నాథ్ స్వామికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. రథయాత్ర ప్రారంభం నుంచి చివరి వరకు జగన్నాథ స్వామి ప్రసాదాన్ని వితరణ చేయడం జరిగింది. రథం మీదే ఇస్కాన్ అధ్యక్షులు శ్రీమాన్ చక్రధారి దాస్ తో పాటు లైలా గ్రూప్స్ సి ఈ ఓ గోకరాజు గంగరాజు కూడా ఆసీనులై రథయాత్ర అంతా ప్రసాద వితరణ చేయటం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. విజయవాడ పురవాసులకు ఈ రథయాత్ర పూరి రథయాత్రను తలపించింది విజయవాడ పశ్చిమ నియోజక వర్గ సుజనా చౌదరి భగవంతుడికి మొదటి హారతి ఇచ్చి భగవంతుడు ముందు చేరాపహరాను (జగన్నాథ స్వామి రథం ముందు బంగారు చీపిరితో ఊడవడం) చేశారు. ముఖ్య అతిథులుగా ఇస్కాన్ జి బి సి శ్రీమాన్ రేవతి రమణ ప్రభుజీ,శ్రీమతి రేవతి రమణ ప్రభుజీ , మరియు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు తొండెపు హనుమంత రావు , శ్రీమన్ సుధాకర చౌదరి మరియు వివిధ రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు భగవంతుడికి హారతులు అర్పించి భగవంతుడు ముందు బంగారు మరియు వెండి చీపురులతో శుభ్రం చేశారు. రథం గుండిచా మందిరానికి చేరుకున్న అనంతరం స్వామి వారని రత్న సింహాసనము మీద ఆసీనులైన స్వామి వారికి ధూప, దీప హారతులిచ్చి 108 రకాల పిండి వంటలతో భోగ సమర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని మందిర అధ్యక్షులు శ్రీమాన్ చక్రధారి దాస్ తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి మరియు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇస్కాన్ మందిర అధ్యక్షులు శ్రీమన్ చక్రధారి

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న బొడ్డు నోబుల్.



**కైకలూరు జూన్ 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం ఈరోజు ఏలూరు లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కైకలూరు నియోజకవర్గం నుండి కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బొడ్డు నోబుల్ తో పాటు కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డు నోబుల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ని కలిసి కైకలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలను కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ వివరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నోబుల్ తో పాటు నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కుదేలు పరుస్తున్న కూటమి ప్రభుత్వం

***ఆటో ఫిట్నెస్ స్టేషన్స్ నూతన విధానాన్ని రద్దు చేయాలి.***

***జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు***



**జగ్గయ్యపేట జూన్ 27 (వార్తప్రభ)**నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో ఫిట్నెస్ స్టేషన్స్ నూతన విధానాన్ని రద్దు చేయాలని మీడియాతో మాట్లాడిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం మీద పదివేల వాహనాలు ఉంటే ఆ వాహనాలు ఫిట్నెస్ కోసం నున్న దాకా తీసుకెళ్లడం వల్ల ట్రాన్స్పోర్ట్ ఖర్చు మొత్తం సామాన్యుడి పై పెను భారం పడుతుందన్నారు. ఆటో, రైతు సంబంధించిన ట్రాక్టర్ పల్లెటూరు నుంచి నున్నకి పోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని, మార్గమధ్యలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ఆటో పరిమితి 60 కిలోమీటర్ల వరకే పరిమితి ఉంటుంది 60 కిలోమీటర్ల దాటి ఒక కిలోమీటర్ ఎక్కువ వెళ్లిన ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వాళ్లు ఒక్క రూపాయి కూడా చెల్లించరు అలాంటిది ఫిట్నెస్ కోసం 90 – 100 కిలోమీటర్లు ఉన్న విజయవాడ దగ్గర నున్న కి రమ్మంటాం ఎంతవరకు సమంజయం అన్నారు. ఒకపక్క పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి మరోపక్క టాక్స్ ల రూపంలో సామాన్యపై నడ్డి విడుస్తున్నారు. గ్రీన్ టాక్స్ అనేది ఉంటుంది ఆ గ్రీన్ టాక్స్ 3000 నుంచి 30000 వరకు పెంచారు ఉన్న 3000 ఉంచితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయిస్తున్నారు. వ్యవస్థలన్నీ ఏకీకృతం చేస్తూ, ఏ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆ కేంద్ర ప్రాంతాల్లో ఫిట్నెస్ ఇవ్వాల్సిన ఈ సర్టిఫికెట్స్ జిల్లా హెడ్ క్వార్టర్ అయినా విజయవాడ నున్న దగ్గరికి ప్రైవేటు ఏజెన్సీ విధానం అమలపరిచి ట్రాన్స్పోర్ట్ వాళ్ళ దగ్గర డబ్బులు దండుకోనే కార్యక్రమం చేస్తున్నారు. కావున ఈ పరిస్థితులన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎప్పటిలాగే జగ్గయ్యపేట పరిధిలో ఉన్న వాహనాన్ని జగ్గయ్యపేటలో నందిగామ పరిధిలో ఉన్న వాహనాలు నందిగామలో ఫిట్నెస్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పిడమర్తి ప్రభు, దర్శి గోపి, బజార్ సాయి, జవ్వాజి నరసింహారావు, గుడపాటి శేషయ్య, పింగళి నరసింహారెడ్డి, బండిరాజు, బాణావత్ రాజు, పానుగంటి నాయుడు, ఆర్టీసీ రిటైర్డ్ షేక్ ఖాదర్ బాబు, గొట్టిపాళ్ళ సురేష్ కొత్తపల్లి సురేష్, వేముల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 24 వేల 1 రూ. విరాళం



**పెనుగంచిప్రోలు, జూన్ 27( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం మరియు గ్రామ వాస్తవ్యులు మామిడి అప్పారావు తనయుడు మామిడి రమేష్ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వారి సూచనల మేరకు 24,001 రూపాయలు ఆలయ ధర్మకర్త పాలాది వెంకటరమణ, ఆలయ సూపర్నెంటెంట్ లక్ష్మణ్ కు అందజేశారు,వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## భద్రాద్రి రామయ్యకు వెండి కవచం

**భద్రాచలం, జూన్ 27( వార్త ప్రభ ):** పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామివారికి వెండి కవచాలను నెల్లూరుకు చెందిన సంతోష్ కుమార్ సాహిత్య దంపతులు సమర్పించారు. 12 లక్షలు విలువ చేసే తొమ్మిది కేజీల వెండి కవచాలను స్వామివారికి సమర్పించారు. ఈ వెండి కవచాలను భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో ఝా శ్రవణ్ కుమార్ కు అందజేసారు.

## అర్తమూరులో డ్రైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,జూన్ 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం లోని అర్తమూరు గ్రామంలో సంత మార్కెట్ దగ్గర అక్వీన్ డ్రైన్ తవ్వకం పనులను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఆరు కిలోమీటర్ల మేర ఈ పనులను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లీ డీసీ చైర్మన్ బొర్ర కాశీ మండల టిడిపి అధ్యక్షుడు కునపురెడ్డి వీరబాబు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కాగిత బాలాజీ అర్తమూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 27 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా పెదపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన వీడు నందు నేడు హెచ్ఎం తోట పుష్పవతి అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ల పంపిణి గ్రామ ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగింది. ప్రధానోపాధ్యని పుష్పవతి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన కిట్ల ద్వారా బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అప్పన వీడు కూటమి నాయకులు వేమూరి శ్రీనివాసరావు, గరికిపాటి చంటి మాట్లాడుతూ బాగా చదువుకుంటేనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని అందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని సూచించారు. పి ఎంసి చైర్మన్ మోగంటి లక్ష్మి దుర్గ, అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాస్, పావులూరి రామారావు,వడ్డీ వాసవి, బెక్కం శ్రీనివాస, బెక్కం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు ఏరియా వెటర్నరీ హాస్పటల్ లో రివ్యూ సమావేశం

### -బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఘన సన్మానం



**హనుమాన్ జంక్షన్, జూన్ 27 (వార్తాప్రభ) :** బాపులపాడు వెటర్నరీ హాస్పటల్ డాక్టర్ , సహాయ సంచాలకులు , డాక్టర్ ఎం. ప్రమిలారాణి ఆధ్వర్యములో ఏ.వి.హెచ్ బాపులపాడు స్టాఫ్ రివ్యూ మీటింగ్ శుక్రవారం జరిగింది. అలాగే బదిలీలపై వెళ్లిన వారికి వీడ్కోలు కార్యక్రమము జరిగింది.ఈ కార్యక్రమములో నూతనముగా వచ్చిన వారికి ఆహ్వానము పలుకుతూ డిపార్ట్మెంట్ ఆక్టివిటీస్ పై రివ్యూ జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా డా.యన్.చిన్న నరసింహులు డి.ఏ. హెచ్ .ఓ , డాక్టర్ చంద్రమోహన్, సహాయ సంచాలకులు,గన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## "బడిబయట " పిల్లలను గుర్తించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించిన ఎం ఈ. ఓ..డి. రవీంద్ర



**పెనుగంచిప్రోలు, జూన్ 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో 'బడి బయట' పిల్లలను గుర్తించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానప్రాంగణం లో భక్తుల నుండి బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి సమీప పాఠశాల లో చేర్పించడ మైనది. కొంత మంది పిల్లలు తప్పించుకున్నారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందనీ మండల ఎం.ఈ.ఓ.డి. రవీంద్ర తెలిపారు. అలాగే మండలం లోని అన్ని గ్రామాల లో 5 సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలను గుర్తించి పాఠశాల లో చేర్పించాలని ఉపాధ్యాయులకు ఎం.ఈ.ఓ.డి. రవీంద్ర తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజా ప్రతినిధులు పాఠశాలలో చేర్పించాలని కోరినారు. ఈ కార్యక్రమం లో సీ ఆర్ పీ లు జొన్నలగడ్డ చిన్న గోపాలరావు, సాంబ, బాబు, ఆఫీస్ సిబ్బంది గిరి, దేవస్థానం సెక్యూరిటీ స్టాఫ్ పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల లోని కంప చెట్లను తొలగిస్తున్న హెచ్ ఎం బాబురావు



**పెనుగంచిప్రోలు,జూన్ 27 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని ఎస్.ఎస్.పి. యం. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎంతో కాలంగా అపరిశుభ్రంగా ఉన్న కొంప చెట్లను శుక్రవారం కూలీలతో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం బాబురావు, ఉపాధ్యాయులు వేగినేటి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు ప్రాంగణంలో రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే.. యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు.. రైతు బజారు ఏర్పాటుకు ప్రతపాదనలు.. వినియోగంలో లేని గోడౌన్లు గుర్తింపు..






**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్య తనిస్తూ మార్కెట్ యార్డులు పనిచేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మరియు మార్కెట్ యార్డ్ అధికారులతో కలిసి యార్డు ప్రాంగణ మంతా కలియ తిరుగుతూ పరిశీలించారు. యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు, నిరుపయోగంగా గోడౌన్లు, షెడ్లు ఉండడాన్ని గుర్తించారు. అనంతరం భూసార పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి.. అక్కడ ఉన్న ఆధునిక యంత్ర సామాగ్రి పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలు, వారి అభ్యున్నతి లక్ష్యంగా నియోజకవర్గంలో ఉన్న రెండు మార్కెట్ యార్డులు పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. యార్డు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. సమీపంలోనీ టిడ్కో మరియు ఎన్టీఆర్ కాలనీలో వేలాదిమంది ప్రజలు నివసిస్తున్న దృష్ట్యా రైతు బజార్ ఏర్పాటు చేస్తే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గోడౌన్లు, మరియు షెడ్లు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు అందించే అవకాశాలపై దృష్టి పెడతామన్నారు. ఈ విధానాల ద్వారా ప్రజలకు మేలు జరగడంతో పాటుగా, యార్డ్ కు ఆదాయం చేకూరి రైతులకు మరింత ప్రోత్సాహకాలు అందించే వేసులుబాటు కలుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవి, డైరెక్టర్ ఎండి రషీద్ బేగ్, కార్యదర్శి బి. సౌజన్య, ఏడియం నిత్యానందం, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్, మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు



**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** డిఎస్పీ ధీరజ్ వినీల్ ఆదేశాల ప్రకారం ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన, మత్తు పదార్థాలు, కాల్ మనీ మొదలగు అంశాల గురించి గుడివాడ ట్రాఫిక్ ఎస్.ఐ. పి. నాగరాజు విద్యార్థులకు అవగాహన సదస్సులో తెలియజేశారు. ఐటిఐ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు రెగ్యులేషన్స్ గురించి వివరిస్తూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పేర్కొన్నారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించి విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించిన ఎడల అనారోగ్యంతో బాధపడటమే కాకుండా మత్తు పదార్థాలు సేవించిన వారిపై పోలీస్ కేసులు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తారని, కావున విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తెలియపరస్తూ మరియు మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిసిన యెడల పోలీస్ వారికి తెలియపరచవలసినదిగా కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్ ఈజీ మనీ కి అలవాటు పడి యాప్ లు గాని, లింకులు గాని క్లిక్ చేయరాదని, సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ గురించి, డయల్ 112 కాల్ ఉపయోగం, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ట్రాఫిక్ ఏఎస్సై రత్న రాజు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొడాలి నానికి ముందస్తు బెయిల్ !

- ఏడాది తర్వాత గుడివాడకు వైకాపా నేత కొడాలి నాని
- రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన గుడివాడ రాక



**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) సుదీర్ఘ కాలం తర్వాత గుడివాడకు వచ్చారు. ఓ కేసులో ముందస్తు (యాంటిసిపేటరీ) బెయిల్ కోసం శుక్రవారం గుడివాడ కోర్టుకు ఆయన హాజరయ్యారు. అయితే.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై దాడి కేసులో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు కొడాలి నాని దరఖాస్తు చేసుకున్నారు. కింద కోర్టులో బెయిల్ తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ష్యూరిటీ పత్రాలు సమర్పించేందుకు గుడివాడ కోర్టుకు కొడాలి నాని వచ్చారు. ఈ క్రమంలో గుడివాడ కోర్టులో ఆయా పత్రాలను సమర్పించారు.

**రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్..** కాగా.. కొడాలి నాని గుడివాడ రాక రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయంతో గుడివాడకు దూరంగా కొడాలి నాని ఉంటున్నారు. నాని వచ్చిన విషయం తెలుసుకొని ఇంటి వద్దకు వైసీపీ శ్రేణులు భారీగా చేరుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఇంటి నుంచి నేరుగా హైదరాబాద్‌కి వెళ్లనున్నారు. ఒక్కసారిగా కోర్టు వద్ద కొడాలి నాని ప్రత్యక్షం కావడంతో పోలీసులు ఖంగుతిన్నారు. కొడాలి నానిని ఎవరెవరు కలుస్తున్నారు, వారి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఇప్పటికే కొడాలి నాని, ఆయన అనుచరులు చేసిన అరాచకాలపై ఏపీ పోలీసుల విచారణలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుని కలిసిన కొర్లమండ టిడిపి సీనియర్ నేత



**విస్సన్నపేట,జూన్ 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లోని కొర్లమండ టిడిపి సీనియర్ నేత నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ ఎన్ఎస్ టీవీ ప్రసాద్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం లో కలిశారు. తొలుత ఆయనకు పట్టు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయన పలు సమస్యల పై చర్చించారు. రాబోయే గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలలో గతంలో కన్నా ఎక్కువగా కష్టపడాలని టిడిపి పార్టీ సీనియర్లను కలుపుకొని గెలుపే లక్ష్యంగా పథక రచన చేయాలన్నారు.

# ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలాల్లో మినీ పారిశ్రామిక వాడల ఏర్పాటుకు యోచన : యార్లగడ్డ







**గన్నవరం,జూన్ 27 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోనూ మినీ పారిశ్రామికవాడల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని గాంధీ, బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావుల కాంస్య విగ్రహాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణారావు, డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావులతో కలిసి శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి అయనతో చర్చించి ఈరెండు మండలాల్లోను మినీ పారిశ్రామికవాడలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు వస్తున్న డిమాండ్ కు అనుగుణంగా మల్లవల్లి పారిశ్రామికవాడ విస్తరణ కోసం పక్కనే ఉన్న 470 ఎకరాల అసైండ్ భూములను సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వీరపనేనిగూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు మరో 49 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ప్రధాన కోడలిగా ఉన్న గాంధీ బొమ్మ సెంటర్ ను అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరించి డివైడర్ పై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, మూడు బొమ్మల సెంటర్లో రహదారికి అడ్డుగా ఉన్న మాజీ ప్రధాన మంత్రుల విగ్రహాలను పక్కకు జరిపి ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కనే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే చెప్పామని దీనిపై గ్రామపంచాయతీ తీర్మానం కూడా చేశామన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహం ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరిందని దాన్ని మార్చి సొంత నిధులతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు తాను సిద్ధపడగా ఆర్యవైశ్య సంఘం నాయకులు విగ్రహం ఏర్పాటులో తాము పాలు పంచుకుంటామని ముందుకు వచ్చి నాలుగు లక్షలు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. 2002లో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఇక్కడ ఎన్టి రామారావు విగ్రహం ఏర్పాటు చేశారని ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు మళ్ళీ ఎన్టీఆర్ కళాపరిషత్ సభ్యులు నాదెండ్ల మురళి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన గాంధీ మహాత్ముడు, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహానుభావుడు ఎన్టీ రామారావు విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసే అవకాశం తనకు లభించడం అదృష్టంగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో 11 సంవత్సరాల తర్వాత వ్యవసాయ భూముల మెరక చేసుకునేందుకు, ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థానికులకు చెరువుల్లో మట్టి ఉచితంగా ఇస్తున్నప్పటికీ కొంతమంది దాని రాజకీయం చేయటం దురదృష్టకరమన్నారు. ఎక్కడైనా మట్టి విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికి నాలుగు మండలాలు తాసిల్దార్లను ఆదేశించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, దయాల రాజేశ్వరరావు, కొలుసు రవీంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జనసేన నాయకులు చిమటా రవి వర్మ, ఏఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, కొల్లా ఆనంద్, గూడవల్లి నరసయ్య, తులిమిల్లి ఝాన్సీ, కొమ్మరాజు సుధీర్, రంగబాబు, మేడేపల్లి రమ, పలువురు అధికారులు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ ను సందర్శించిన ఎన్నారైలు







**గూడూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా, గూడూరు సంయుక్త నగర్ లో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూలును శుక్రవారం అమెరికాలో నివాసముంటున్న సన్నారెడ్డి నివ్య, సన్నారెడ్డి నిరీష, సన్నారెడ్డి నిష్యా సందర్శించారు. వారు విద్యార్థులతో కాసేపు గడిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశు మందిరం విద్యార్థులు ఎంతో ప్రతిభను చూపిస్తున్నారని, చిన్న వయసులోనే పిల్లలు సంస్కృత శ్లోకాలు చెప్పడం, దేశభక్తి గీతాలు పాడటం అభినందనీయమన్నారు. వారు మాట్లాడుతూ మీరందరూ ఇప్పటినుంచే నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఇష్టపడి చదివి భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థాయికి రావాలన్నారు. అదేవిధంగా సమాజంలో మీ తల్లి తండ్రులకు గౌరవం లభించాలంటే మీరందరూ ఇప్పటినుంచే బాగా చదువుకొని వృద్ధిలోకి వచ్చినప్పుడే మీ తల్లి తండ్రులకు గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్), వెంకట రమణయ్య, సనత్ రెడ్డి, వంగా ప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంటు పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు

**- ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్**



**బాపట్ల,జూన్ 27 (వార్తాప్రభ) :** బాపట్ల పార్లమెంట్ పరిధిలో అన్ని మున్సిపాలిటీలలోనూ, మండలాలలోనూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ తేన్నేటి కృష్ణ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని ఎంపీ లాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్లో జిల్లా స్థాయి అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏ విధంగా ఏర్పాటు చేయాలి? దాని విధి విధానాలు ఏ విధంగా ఉండాలి? ఏ ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి? అనే దానిపై అధికారులతో బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ చర్చించారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో నైపుణ్యం లేని వారు, నిరుద్యోగులు సుమారుగా తొమ్మిది లక్షల మంది ఉంటారని అంచనా వేశారు. వీరికి ఉన్న ఆసక్తి మేరకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు వచ్చే కోర్సులు, జాతీయస్థాయిలో ఉద్యోగం వచ్చే కోర్సులు, రాష్ట్ర స్థాయిలో ఉద్యోగాలు వచ్చే కోర్సులు, రీజినల్ స్థాయిలో ఉద్యోగం వచ్చే కోర్సులను గుర్తించాలి అని ఎంపీ అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో విధిగా కౌన్సెలింగ్ సెంటరు, ట్రైనింగ్ సెంటరు, ట్రైనింగ్ పూర్తి పూర్తి చేసుకున్న వారికి ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఏ విధంగా లోన్లు మంజూరు చేయించాలి అనే అంశంపై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో బ్యాంకు అధికారులతో పాటు, ఎవరెవరు ఉండాలి అనే అంశం పైన చర్చ జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఏ అధికారి రవీంద్రబాబు , బాపట్ల జిల్లా ప్లానింగ్ అధికారి, పిఏలు రాంబాబు, శ్యాం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు..

**-జిల్లా బిజెపి ఓబిసి సెల్ అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్**



**మార్కాపురం,జూన్ 27 (వార్తాప్రభ) :** మార్కాపురం బాలికల వసతి గృహం ఏర్పాటుకు ఎన్నో వ్యయ ప్రయాసలు గూర్చి కృషిచేసి అనుమతి మంజూరు చేయించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి ప్రకాశం జిల్లా బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ యాదవ్ మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా మార్కాపురం ప్రాంత బీసీ బాలికలు ఉన్నత పాఠశాల స్థాయిలో వసతి గృహం లేని కారణంగా ఐదవ తరగతి తరువాత విద్యాభ్యాసాన్ని ఆపివేస్తున్నటువంటి దుర్భర పరిస్థితుల్లో అనేక ప్రయత్నాలు అనంతరం ప్రతి సంవత్సరం డ్రాపోర్ట్స్ గా మిగిలిపోతున్న సుమారు 15%శీ% మంది బాలికల విద్యాభివృద్ధికి సహకరించిన కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు మరియు ఇతరులు అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం అనుమతి మంజూరు చేయించిన బాలికల హాస్టల్ కు ఈ విద్యా సంవత్సరం నుండి ఏదేని ప్రైవేటు బిల్డింగ్ లో ప్రారంభించి ఆడపిల్లల చదువుకు సహకరించాలని వచ్చే విద్యా సంవత్సరానికి శాశ్వత భవనంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు అయ్యేలా చూడాలని మార్కాపురం శాసనసభ్యుల వారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ ,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ వింగ్ కన్వీనర్ కోటపాటి రాజా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్, బాపులపాడు గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన ఎస్సై సురేష్






**హనుమాన్ జంక్షన్,జూన్ 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ బాపులపాడు గ్రామం రైల్వే స్టేషన్, సూరమ్మ చెరువు పలు ప్రాంతాల్లో హనుమాన్ జంక్షన్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కొంతమంది ఆకతాయి యువకులు, అనుమాన స్పదంగా ఉన్న వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడి మాదకద్రవ్యాలకు అలవాటు పడి అసాంఘిక కార్యకలాపాలకు నిర్వహించిన యెడల వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో కొంతమంది మహిళలతో మాట్లాడామని వారు కొన్ని విషయాలు పోలీసు వారి దృష్టికి తీసుకువచ్చారని వాటి పైన కూడా చర్యలు తీసుకుని వారికి తెలిపామని అన్నారు. మరియు ఎస్సై సురేష్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, త్రిబుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన వాహన దారులపై జరిమానా విధించారు. వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని అలానే సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెల్మెట్ ధరించి వాహనం నడవాలని అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని హనుమాన్ జంక్షన్ ఎస్సై సురేష్ సూచించారు.

# సీనియర్ నాయకుడి కుటుంబానికి అండదండగా ఉంటా

**– రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి.**

- ఆపదలో ఉన్నవారిని అపద్బాంధవుడులా ఆదుకొని వెంటనే పరామర్శించి ధైర్యం చెప్పిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి.
- ఎమ్.కోటేశ్వరరావు కుటుంబానికి రూ,10 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి.



**ఆగిరిపల్లిజూన్ 27 (వార్తాప్రభ) :** అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం కోసం సొంత నగదు అందజేసి అండగా నిలుస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాజీ ఎమ్, పి, టి, సి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎమ్. కోటేశ్వరరావు అనారోగ్యం తో బాధ పడుతున్నారని తెలిసి మంత్రి వర్యులు పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని కుటుంబానికి రూ,10వేలు ఆర్థిక సహాయం అందించిన మంత్రి కొలుసు పార్థసారథి. అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని వారి కుటుంబ సభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా వెనువెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులకు సొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతను తెలిపారు.

## హైదరాబాద్ రెజ్లింగ్ చైర్మన్ "గడ్డం" ని ఘనంగా సన్మానించిన బి.సి.నేత "భేరి" బృందం



**హైదరాబాద్,జూన్ 27 (వార్తాప్రభ) :** హైదరాబాద్ కాంటెస్ట్ ఎంపీ, ప్రముఖ సేవా తత్పరుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్న యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్రం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరు మీద గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య పరంగా సహజ సహకారాలు అందిస్తున్నారన్నారు. యువత విద్య, వైద్య, ఆరోగ్య, వ్యాపార రంగాలతో పాటు రాజకీయ రంగాల్లో కూడా రాణించాలని యువతకు రాజకీయ శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారన్నారు. పైల్వాన్లకు ప్రభుత్వం నుండి అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ వారు కోరారు.గ్రామీణ ప్రాంతం క్రీడాకారులకు పైల్వాన్లకు అన్ని విధాల ప్రభుత్వాలు ఆదుకోవాలని అసోసియేషన్ సభ్యులను కోరారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసి యాదవుల సత్తా చాటారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్న గొప్ప నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అని వారు గుర్తు చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో హైందవ విద్యాసంస్థల చైర్మన్ మరియు రెజ్లింగ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. హైదరాబాద్ పట్టణంలోని పెద్దలు అన్ని పార్టీల నాయకులు యాదవ సమాజం అన్నికులాల సంఘాల ప్రతినిధులు పాల్గొని గడ్డం శ్రీనివాస్ యాదవ్ ని గొప్పగా ఘనంగా శాలువాలతో పూలదండలతో బుకేలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు ఎన్ రఘువీరారెడ్డి యాదవ్ మరియు మాజీ ఎంపీ, మాజీ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు, గొప్ప పైల్వానైనా అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్, మెల్ల రెడ్డి , శీను యాదవ్ పైల్వాన్, గరిగే శ్రీనివాస్ యాదవ్, పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించడం జరిగింది. అంతకుముందు స్వాగత ఉపన్యాసంలో ముఖ్య అతిథులకు, అభిమానులందరికీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ స్వాగతం పలుకుతూ హైదరాబాద్ నా గుండెకాయని హైదరాబాద్ కోసం, ప్రజల కోసం ఏమైనా సేవ చేస్తానని ప్రసంగించారు అసోసియేషన్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ మీకోసం నేను సేవ చేయటానికి సిద్ధంగా ఉన్నా అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న నా దగ్గరికి తీసుకొని రండని పైల్వాన్ల ఉద్దేశించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పైల్వాన్లు మరియు ఇతర జిల్లాల నుండి కూడా ప్రజలు పెద్దలు అభిమానులు శ్రీనివాస్ యాదవ్ అసోసియేషన్, హైందవ విద్యాసంస్థల సిబ్బంది చాలామంది పాల్గొని అనేక విధాల ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఓల్డ్ సిటీ పైల్వానందరీని, హైదరాబాద్, గొల్ల కీటికి పైల్వాన్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఈ సమావేశం ముగిసింది. భోజనాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకోవడం గొప్ప విశేషం. గడ్డం శ్రీనివాస్ యాదవ్ సన్మాన కార్యక్రమంలో రెజ్లింగ్ పైల్వాన్లు, పెద్దలు, రాజకీయ నాయకులు, గడ్డం వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియ చేశారు.

## బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్



**బాపట్ల,జూన్ 27 (వార్తాప్రభ) :** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు అనువైన స్థలం కావాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం స్థల అన్వేషణ చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ముందుగా కౌన్సిలింగ్ సెంటర్, తరువాత ట్రైనింగ్ సెంటర్, ఎం ఎస్ ఎం ఈ బ్యాంకు రుణాలను అందజేయడానికి ఒక కమిటీ ఉండు లాగున భవన సముదాయాలను నిర్మించాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆలోచనగా ఉన్నట్లు చెప్పారు.

## పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి హెచ్చరించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారం లేఅవుట్ల సందర్శనలో స్థానిక నేతలు, ప్రజలు కొన్ని సమ్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆయన తప్పు చేసిన వారిని విడిచిపెట్టబోమని పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని గుత్తేదార్లను అవసరమైతే తొలగిస్తామని చెప్పారు. అనర్హులు ఉంటే వారిని కూడా తొలగిస్తామని, అర్హులైన వారికి తిరిగి మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఆయా లేఅవుట్లలో ఇంకా ప్లాట్లు మిగిలి ఉన్నాయని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. అర్హత ఉండి ఇల్లు రానివారు ఉంటే వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారంలో అక్కడి స్థానికులు మంత్రితో మాట్లాడుతూ ఇక్కడ విశాఖ నగరానికి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని, స్థానికులమైన మాకు ఇవ్వలేదని చెప్పగా మంత్రి సానుకూలంగా స్పందించారు. పీఎంఏవైలో భాగంగా ఇళ్లు రానివారిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చేసే పనిలో చిత్తశుద్ధి గతంలో లోపించిందని.. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాదని పేర్కొన్నారు.

**సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నాం...** 67.50 కోట్ల మందికి తల్లికి వందనం ఇస్తున్నామని, పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచామని, రూ.మూడు నుంచి నాలుగు వేలకు పెంచి 65 లక్షల మందికి ఇస్తున్నామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. పేదల సంక్షేమం, యువత ఉద్యోగాల కోసం ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, ఆయన వల్ల రాష్ట్రానికి విరివిగా పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే కొంతమంది గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షంపై మంత్రి పరోక్షంగా విమర్శలు సంధించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ త్వరితగతిన మౌలిక వసతులు కల్పించాలని, అదనపు ఆర్థిక సాయం మంజూరు చేసి పండగ వాతావరణంలో ఇళ్లను ప్రారంభించేందుకు సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మిగిలిన సైట్లను స్థానిక ప్రజలకు కేటాయించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. రెండు చోట్లా మంత్రి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ లేఅవుట్ల సందర్శనలో మంత్రితో పాటు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ గ్రోవర్స్, ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఇతర ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఈఈలు, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీ వి. మణిరామ్, డీడీ కె. సదారావు, ఇతర అధికారులు ఉన్నారు.

# గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

సంపద సృష్టిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఆ తర్వాతే సంక్షేమం, అభివృద్ధి చేయగలమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఐటీ లాగే పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నాం..** మూడు దశాబ్దాల క్రితం ఐటీని ప్రోత్సహించినట్టే ఇప్పుడు పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ సమయంలో ఎవరూ హర్షించక పోయినా ఇప్పుడు ఆ ఫలాలను అందిపుచ్చుకుంటున్నారని సీఎం అన్నారు. "పాతికేళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ ప్రొఫెషనల్ ఉండాలని పిలుపునిచ్చా. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణులు మన తెలుగువాళ్లే ఉన్నారు. వన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదం ఇప్పుడు ఇస్తున్నాం. త్వరలోనే ఈ లక్ష్యం కూడా నెరవేరుతుంది. ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. దీంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత కూడా విస్తృతంగా అమలు చేయబోతున్నాం. వేర్వేరు మార్గాల ద్వారా వచ్చే డేటాను వీటితో విశ్లేషించి పాలనలో మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రభుత్వం అందించే 703 పౌరసేవల్లో ప్రస్తుతం 500కు పైగా సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 తర్వాత అన్ని పౌర సేవలూ వాట్సాప్ ద్వారానే అందుతాయి. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అనుమతులూ వాట్సాప్ ద్వారానే అందుకోవచ్చు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యం కల్పించాలని నిర్ణయించాం. విశాఖ, అమరావతి, రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురంలో ఆర్టీఐహెచ్ లు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ లో నా విజన్ ను విశ్వసించి పెట్టుబడులు పెట్టిన వారు సంపదను ఆర్జించారు. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇప్పుడే పెట్టుబడులు పెట్టండి. ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. జీరో పావర్టీ లక్ష్యంగా పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని .. సంపన్నులు, పేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేలా కార్యాచరణ చేపట్టినట్టు తెలిపారు.

**పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్..** యోగాలో ప్రజల్ని ప్రభావితం చేసినట్టే ఏపీ పర్యాటకాన్ని కూడా బ్రాండింగ్ చేయాలని ప్రముఖ యోగా గురు బాబా రామ్ దేవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. పర్యాటకం వెల్‌నెస్ కేంద్రాలకు బాబా రామ్‌దేవ్ సలహాదారుగా సేవలు అందించాలని అన్నారు. పతంజలి సంస్థను అగ్రస్థానానికి చేర్చినట్టే ఏపీ పర్యాటక రంగాన్ని మార్కెటింగ్ చేయాలని సూచించారు. "బాబా రామ్ దేవ్ ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు తేవటంలో కృషి చేయాలి. ప్రధాని మోదీ కోరిన మేరకు విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహించి.. గిన్నీస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. అంతకుముందు నెల రోజుల పాటు రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు చేపట్టాం. 3 లక్షల మందికి పైగా ఒకే చోట యోగా చేయించి రికార్డు సృష్టించాం.

## ఆరుగురిని చంపిన అప్పలరాజుకు మరణశిక్ష విధించిన విశాఖ కోర్టు

**పెందుర్తి,జూన్ 27 (వార్తాప్రభ) :** ఆరుగురిని నరికి చంపిన అప్పలరాజుకు విశాఖ న్యాయస్థానం మరణశిక్ష విధించింది. 2021 ఏప్రిల్ 15న విశాఖ జిల్లా పెందుర్తి మండలం జుత్తాడలో చిన్నారి సహా ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని అప్పలరాజు హతమార్చాడు. జుత్తాడలోని బత్తిన, బొమ్మిడి కుటుంబాల మధ్య వివాదాలున్నాయి. ఈ క్రమంలో బొమ్మిడి కుటుంబం ఇంట్లోకి చొరబడిన అప్పలరాజు ఆరుగురిపై కత్తితో దాడి చేశారు. దొరికిన వారిని దొరికినట్టు నరికిపారేశాడు. హంతకుడు కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన బొమ్మిడి రమణ (63), ఉషారాణి (35), అల్లూరి రమాదేవి(53), నక్కెళ్ల అరుణ (37), బొమ్మిడి ఉదయ్ (2), ఉర్విష (6 నెలలు) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. ఘటన తర్వాత నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కోర్టుకు సాక్ష్యాధారాలు సమర్పించడంతో నిందితుడికి మరణ శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో లక్షా 30వేల విలువైన 100 పరుపులు పంపిణి




**గుడివాడ,జూన్ 27 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో, ఆర్.ఐ జిల్లా 3020 జిల్లా గ్రాంట్ సేవా కార్యక్రమం డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, మోటూరు లో చదువుచున్న విద్యార్థినులకు రు.1,30,000 లు విలువైన 100 పరుపులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ యొక్క కమ్యూనిటీ సేవా కార్యకలాపాలలో భాగంగా చేపట్టబడినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్లబ్ ప్రెసిడెంట్ రొటేరియన్ టి.ఎన్.రాజ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన భౌతిక వసతులు కల్పించటమే మా లక్ష్యం. ఈ పరుపులతో పిల్లలు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విశ్రాంతి పొందగలుగుతారు. ఇది వారి చదువుపై ప్రభావం చూపుతుంది అని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ వై.నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు, వై.రెడ్డియ్య చౌదరి, ఎం.రమణమూర్తి, సభ్యులు ఎ.జె.ప్రసాద్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బి.వి.కె.సంజీవినిదేవి ఉపాధ్యాయినులు మరియు విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమాజ సేవా పట్ల నిబద్ధతను చాటిచెప్పారు. విద్యార్థినిలు, అధ్యాపకులు మరియు గార్డియన్స్ రోటరీ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ తన సామాజిక బాధ్యతను మరోసారి నిరూపించింది.

## అన్నదానం కు 40 వేలు పైగా విరాళం





**పెనుగంచిప్రోలు, జూన్ 27 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్నదానం కు బాపట్ల జిల్లా, బాపట్ల పట్టణం, త్యాగరాయ నగర్ వాస్తవ్యులు దానబోయిన నాగ దుర్గ వంశీ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 20,116 రూపాయలు మరియు ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతు పేటకు చెందిన రాట కొండ రాధాకృష్ణ, కృష్ణకుమారి దంపతులు 10,116 రూపాయలు, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణం గీతా మందిర్ రోడ్డు రైతు పేట కు చెందిన మన్నెం వెంకటకృష్ణ కిషోర్ 5,116 రూపాయలు, నందిగామ పట్టణం రైతు పేటకు చెందిన,చావా సోమిత్ అవాన్ 5116 రూపా యలు విరాళములు ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్ పై అవగాహన



**కోడూరు,జూన్ 27 (వార్తాప్రభ) :** కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం అవనిగడ్డ సీఐ యువకుమార్ విద్యార్థులకు విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి ఉండాలని, స్మార్ట్ ఫోన్ లకు ఆకర్షితులై వివిధ యాప్ లను డౌన్లోడ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాలబాలికలపై లైంగిక వేధింపులకు, లైంగిక నేరాల రక్షణ చట్టం గురించి వివరించారు. ఈ సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, కోడూరు ఎస్ ఐ చాణిక్య పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188